



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును




సంప్రదించవలసిన నెంబర్లు

కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 202 తూర్పుగోదావరి జిల్లా ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 14 ఏప్రియల్ 2026 పేజీలు : 12 వెల : 2/-



### శరవేగంగా అనుమతులు..

# మరింత సరళంగా నిబంధనలు

- బ్రిటీష్ కాలం నాటి చట్టాల తొలగింపు
- అవసరమైతే ఆర్డినెన్స్ పారిశ్రామిక ప్రగతికి మే కల్లా డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలు
- స్టీల్ సెక్రెటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం
- రాష్ట్రంలో అమలు చేస్తున్న డి-రెగ్యులేషన్ విధానాలపై సీఎం సమీక్ష



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు విషయంలో ఎలాంటి జాప్యం జరగ్గకుండా ఇప్పటికే అమలు చేస్తున్న విధానాలను మరింత సరళతరం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అనవసరపు చట్టాలను, నిబంధనలను తొలగిం చాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డి-రెగ్యులేషన్ ఫేజ్-2 కార్యక్రమంపై ముఖ్యమంత్రితో చర్చించేందుకు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం రాష్ట్ర సచివాలయానికి వచ్చింది. ఈ బృందంతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం పెంచడం... అను మతుల సులభతరం చేయడం... అనవసరపు నిబంధనల సడలింపుపై చర్చించారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సీఎం చంద్ర బాబుకు స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలకు అనుమతుల్లో మిగతా .. 2లో..



# భానుడు భగ భగ

### మాడు పగిలే మండుటెండలు..

### తెలుగు రాష్ట్రాలకు తీవ్ర వడగాల్పుల హెచ్చరిక.. ఈ జిల్లాల ప్రజలు జాగ్రత్త..



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ, తెలంగాణలో ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ వేడితో పాటు వడగాలులు, ఉక్కబోతతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏపీలో రానున్న రెండ్రోజుల పాటు వడగాలులు బలంగా వీచే అవకాశముంది. ఇక తెలంగాణలో రాబోయే 10 రోజులు ఎండ ప్రభా వం ఎక్కువగా ఉంటుంది. ఎండలు, వడగాల్పులపై ఏపీకి వాతావరణశాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎండ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశముందని, అప్రమత్తంగా ఉండాలని వార్నింగ్ ఇచ్చింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 51 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక మంగళవారం ఏకంగా 53 మండలాల్లో తీవ్ర స్థాయిలో వడగాలులు వీస్తాయని, మిగతా .. 2లో..

### బాంబులు..తూటాలకు

## ఓట్లతో సమాధానమిస్తారు

### కేంద్ర మంత్రి అమిత్ షా



**విశ్వం వాయిస్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు బాంబులు, తూటాలకు ఓట్లతో జవాబు ఇస్తారని కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మమత ప్రభుత్వాన్ని అధి కారం నుంచి దించేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని.. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది భాజపానేనని అన్నారు. పోలింగ్ రోజు ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా టీఎంసీ గూండాలు తమ ఇళ్లలోనే ఉండాలని.. లేదంటే ఫలితం వెలువడిన అనంతరం వారిని కటకటాల వెనక్కి పంపుతామని హెచ్చరించారు. బెంగాల్‌లోని రాణిగంజ్ మిగతా .. 2లో..

# రాష్ట్రపతితో మంత్రి నారా లోకేష్ భేటీ



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ హరీష్ బాలయోగి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లు ఆమోదం తెలిపినందుకు గాను ఈరోజు ఢిల్లీలో మిగతా .. 2లో..

### జువ్వలదిన్నె హార్బర్‌ను

# ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు

### మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** జువ్వలదిన్నె హార్బర్‌ను ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నేలటూరు జెట్టీని పూర్తి చేయించే బాధ్యత తనదన్నారు. నెల్లూరులో మత్స్యకారులతో సోమిరెడ్డి సమావేశమయ్యారు. మత్స్యకారులకు అన్యాయం జరిగితే తొలుత మాట్లాడిన వ్యక్తిని తానేనని అన్నారు. "మూడు నెలల్లో జువ్వలదిన్నె మిగతా .. 2లో..

### ఆ బిల్లు 21వ శతాబ్దంలో

# అతి ముఖ్యమైన నిర్ణయం

### భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్ సరికొత్త చరిత్ర లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ 21వ శతాబ్దంలో అతి పెద్ద నిర్ణయాల్లో ఒకదానిని భారత్ తీసుకోబోతోం దని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఉద్దేశించి సోమవారం ఢిల్లీలో నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారు. మహిళల రిజర్వేషన్ల బిల్లు అత్యావశ్యకం. సుదీర్ఘ కాలం తర్వాత ఈ బిల్లు వస్తోంది. ప్రతి పార్టీ దీన్ని ముందుకు తీసుకెళ్లాలి. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి. ఈ నిర్ణయం మహిళా శక్తి, గౌరవానికి అంకితం. దేశ పార్లమెంట్ ఒక కొత్త చరిత్రను సృష్టించేందుకు దగ్గర్లో ఉంది. సమానత్వంతో కూడిన భారతదేశానికి ఇదొక తీర్మానం. ఇక్కడ సామాజిక న్యాయం.. నినాదానికే పరిమితం కాదు. అది మన పనిసంస్కృతిలో ఒక భాగం. రాష్ట్ర శాసనసభల నుంచి దేశ పార్లమెంట్ వరకు దశాబ్దాల నిరీక్షణకు తెరదించే సమయం ఆసన్నమైంది. ఆ సమయం ఏప్రిల్ 16, 17, 18" అని మోదీ వెల్లడించారు. "గతంలో ఇళ్లు పురుషుల పేర్ల మీదే ఉండేవి. భూమి, దుకాణం, కారు.. ఇలా ఏది చూసుకున్నా మగవాళ్ల పేరుమీదే ఉండేవి. అదంతా సహజమనే భావన ఉండేది. మేం పీఎం ఆవాస్ యోజన మిగతా .. 2లో..

### ఓటు హక్కు సెంటిమెంటే కానీ..

## 'సర్'పై సుప్రీం వ్యాఖ్యలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమబెంగాల్‌లో నిర్వహించిన సర్ ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ జాబితాలో కొనసాగే హక్కు ఓటర్‌కు ఉంటుందని వ్యాఖ్యానించింది. ఎన్నికలు నిర్వహించాలనే ఒత్తిడితో ఆ ప్రక్రి యను వక్రీకరించకూడదని హితవు పలికింది. అదే సమయంలో సర్ ప్రక్రియలో ఓట్లు తొల గించారంటూ దాఖలైన పిటిషన్లను విచారిం చేందుకు మాత్రం నిరాకరించింది. వారి పిటిషన్లు ఇప్పటికే అప్పిలేట్ ట్రైబ్యునళ్ల ముందు విచారణకు ఉన్నాయని వ్యాఖ్యానిం చింది. సరైన ప్రక్రియ లేకుండా ఎన్నికల సంఘం ఏకపక్షంగా మిగతా .. 2లో..

### దోపిడీ సొమ్ము నుంచి

# వైకాపా పుట్టింది

### మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అభివృద్ధి, సం క్షేమానికి తెదేపా మార్గదర్శిగా నిలిచిందని అన్నారు. దోపిడీ సొమ్ము నుంచి వైకాపా పుట్టిందని ఆక్షేపించారు. అవినీతి చేసేందుకే జగన్ సీఎం అయ్యారని విమర్శిం చారు. తెదేపా సర్పంచులు, మిగతా .. 2లో..

### రాజమండ్రి జైలుకు..

# ఉగ్రలింకుల కేసు నిందితులు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగ్రలింకుల కేసులో అరెస్టయిన నిందితుల కస్టడీ ముగిసింది. ఐదు రోజులపాటు నిందితులను కస్టడీకి తీసుకొని పోలీసులు ప్రశ్నించారు. సామా జిక మాధ్యమాల్లో ఉగ్రవాద భావజాల మిగతా .. 2లో..

### ఏప్రిల్ 13 నుంచి మక్కాలోకి వారి ప్రవేశంపై

# ఆంక్షలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** హజ్ యాత్రకు సంబంధించి సౌదీ అరేబియా ప్రభు త్వం కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఏప్రిల్ 13 నుంచి అధికారిక అనుమ తులు లేని విదేశీ యాత్రికులు, స్థాని కంగా నివాసం ఉంటున్న విదేశీ పౌరులు మక్కాలోకి ప్రవేశించకుండా నిషేధం విధించింది. హజ్ యాత్రలో రద్దీని నివారిం చేందుకు, యాత్రికులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా భద్రతా చర్యలు చేపట్టేందుకు వీలుగా ఈ చర్యలు తీసు కున్నట్లు తెలుస్తోంది. పని అనుమతులు, మక్కా జారీ చేసిన మిగతా .. 2లో..

### దిగ్బంధనం షురూ..

# ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకున్నాయి. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తానని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో.. ఇరాన్ పోర్టుల వైపు వెళ్లి, వచ్చే అన్ని నౌకలను అమెరికా నౌకాదళం అడ్డుకోవడం ప్రారంభించింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7:30 గంటల నుంచి ఈ దిగ్బంధనం అమల్లోకి వచ్చింది. ఇందుకోసం మిగతా .. 2లో..

### మాజోలికొస్తే..

# పర్షియన్ గల్ఫ్ రేవులను దిగ్బంధిస్తాం

### ఇరాన్ హెచ్చరిక




**విశ్వం వాయిస్ న్యూస్ :** హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ చేసిన ప్రకటనపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అం తర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించడం 'సముద్రపు దొంగతనం'తో సమానమని ఐఆర్‌జీసీ పేర్కొంది. తమ భద్రతకు ముప్పు వాటిల్లితే పర్షియన్ గల్ఫ్ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### శరవేగంగా అనుమతులు...

# మరింత సరళంగా నిబంధనలు

జాప్యం తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను... రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు, కేంద్రం సూచించిన మార్పులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఫేజ్-1 ఎంత వరకు అమలు చేశారని... ఫేజ్-2లో ప్రస్తుత స్థితి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-1లో మొత్తం 7 శాఖల్లో 23 ప్రాధాన్యత అంశాలను పూర్తి చేశామని, ఇక ఫేజ్-2లో 28 ప్రాధాన్య అంశాలు నిర్దేశించుకున్నట్టు అధికారులు చెప్పారు. మొత్తం 47 సిఫార్సుల్లో ఇప్పటివరకు 18 అమలు కాగా, మే 31 నాటికి పూర్తి లక్ష్యం చేరుకుంటామన్నారు.

**సులభంగా అనుమతుల ప్రక్రియ**

పరిశ్రమలకు అనుమతుల ప్రక్రియలో ఉన్న క్లిష్టతను తగ్గించి, వేగం పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాలు తొలగింపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100లోపు తీసుకురావాలని, అనుమతులకు లైసెన్సులను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అదే సమయంలో ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో రాజీ పడొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అనవసర వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, డబుల్ లైసెన్సింగ్ వంటి వాటిని పూర్తిగా తొలగించాలని సూచించారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యాపారాలకు జీవితకాల చెల్లుబాటు ఉండేలా... వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ఇక ఫైర్ సేఫ్టీ అంశంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్రానికి అనుకూలమైన, సరళమైన నిబంధనలు అమలు చేయాలని ఆదేశించారు. దరఖాస్తు నుంచి అనుమతి వరకూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని, ఫేజ్-2 అమలు అనంతరం పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సమయం కనీసం 40 శాతం వరకు తగ్గేలా కార్యాచరణను రూపొందించాలని పేర్కొన్నారు.

**ఒకే శాఖలోని అన్ని అనుమతుల విలీనం**

డి-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలుకు అవసరమైన ఆర్డినెన్సులు తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పరిశ్రమలు, వ్యాపారాల కోసం ప్రస్తుతం 82 రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉందని... ఆ సంఖ్యను దశలవారీగా 57 వరకు తగ్గించాలని సీఎం సూచించారు. బిల్డింగ్ ప్లాన్ ఆమోదాలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు వంటి కీలక అనుమతులు 30 వరకు ఉన్న ప్రక్రియలను 18కు తగ్గించేలా చూడాలన్నారు. ఒకే శాఖలో ఉన్న అనుమతులను విలీనం చేయడం, పర్మిషన్లు కాకుండా... ప్రభుత్వానికి సమాచారం ఇచ్చే విధానం వంటి వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వినియోగానికి సంబంధించిన క్లిష్టతను తగ్గించేందుకు భూ వినియోగ మార్పు అవసరాన్ని తొలగించడం, నాలా చట్టాన్ని రద్దు చేయడం వంటి నిర్ణయాలు ఇప్పటికే తీసుకోగా, భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత జోనింగ్ విధానాన్ని అమలు చేసేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. పరిశ్రమల పార్కులు, క్లస్టర్లలో భూమి వినియోగాన్ని మరింత సులభతరం చేసి, పెట్టుబడిదారులకు వేగంగా భూమి కేటాయించే విధానాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. ఒకే నోడల్ ఏజెన్సీ ద్వారా అన్ని అనుమతులను ఇవ్వాలనే దిశగా ఆలోచన చేయాలని సీఎం సూచించారు. ఫైర్ సేఫ్టీ, పర్యావరణం, విద్యుత్, పర్యాటకం, విద్య, ఆరోగ్య రంగాల్లో కూడా అనుమతుల సరళీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.

**అఫిడవిట్ ఆధారంగా వ్యాపారం ప్రారంభించే అవకాశం**

నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్రానికి అనుకూలమైన సులభమైన ఫైర్ సేఫ్టీ నిబంధనలను తీసుకురావడం, పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడం, విద్యుత్ కనెక్షన్లను త్వరితగతిన అందించడం వంటి చర్యలు అమలులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ రంగంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశించారు. అఫిడవిట్ ఆధారంగా వ్యాపారం ప్రారంభించే అవకాశం కల్పించడం, నిర్దిష్ట కాలానికి తనిఖీలు తగ్గించడం వంటి సంస్కరణలతో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించే దిశగా పని చేయాలని సీఎం సూచించారు. ఇక అనుమతులకు సంబంధించిన పూర్తి ప్రక్రియను డిజిటలైజ్ చేయడం కూడా కీలక అంశమేనని సీఎం చెప్పారు. దరఖాస్తు నుంచి అనుమతి వరకూ అన్ని సేవలను ఆన్‌లైన్‌లోకి తీసుకువస్తే దరఖాస్తుదారులకు చాలా వరకు పని భారం తగ్గుతుందని... అంతే కాకుండా ట్రాకింగ్, పారదర్శకతను పెంచినట్టు అవుతుందని సీఎం అధికారులకు వివరించారు. మీ సేవా, సింగిల్ డెస్క్ పోర్టల్, వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర వంటి వ్యవస్థల ద్వారా ప్రజలకు, వ్యాపారులకు సులభంగా సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**డి-రెగ్యులేషన్‌లో కేంద్రం కంటే మెరుగ్గా రాష్ట్రం**

డి-రెగ్యులేషన్ విషయంలో కేంద్రం ప్రతిపాదించిన అంశాల కంటే మెరుగ్గా ఏపీ పని చేస్తోందని స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ సీఎం చంద్రబాబుతో అన్నారు. నిర్దిష్ట గడువులోగా ఏపీ ఫేజ్-2ను అమలు చేస్తుందన్న నమ్మకం తమకు ఉందని పౌండ్రిక్ అభిప్రాయపడ్డారు. నేషన్ ఫస్ట్ నినాదంతో తాము పని చేస్తున్నామని.. ఇలాంటి సంస్కరణల ద్వారా భారత దేశ నిర్మాణం జరుగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. తాము పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి మారామని సీఎం వెల్లడించారు. అటవీ చట్టాలను వీలైనంత సరళీకరించాలంటూ కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి సూచించారు. డి-రెగ్యులేషన్ ఫేజ్-3ను అమలు చేస్తున్నారా..? అని ముఖ్యమంత్రి స్టీల్ సెక్రటరీని అడిగారు. జూన్ నెల నుంచి ఆ పని మీద ఉంటామని పౌండ్రిక్ తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థలను ఇప్పటికే తాము వినియోగిస్తున్నామని పౌండ్రిక్‌కు సీఎం వివరించారు.

### బాంబులు..తూటాలకు

# ఓట్లతో సమాధానమిస్తారు

ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా అణచివేసిందని.. ఇప్పుడు చొరబాటుదారులను తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అమిత్‌షా అన్నారు. బెంగాల్ సహా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి చొరబాటుదారులను బయటకు పంపిస్తామన్నారు. గతంలో మమతా బెనర్జీ మద్దతిచ్చిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఉగ్రవాదంపై ఎన్నడూ చర్యలు తీసుకోలేదని.. దానికి బదులుగా ఉగ్రవాదులకు బిర్యానీతో విందు ఇచ్చిందని ఆరోపించారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం పహల్గాం దాడులకు ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బకొట్టిందన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు బయట తిరగాల్సిన అవసరం ఏముందని ఒకప్పుడు మమత ప్రశ్నించారని అమిత్ షా పేర్కొన్నారు. అటువంటి మాటలు ఆమె పదవికే సిగ్గుచేటని అన్నారు. అర్ధరాత్రి కూడా మహిళలు ధైర్యంగా తిరిగే వాతావరణాన్ని తాము బెంగాల్‌లో సృష్టిస్తామన్నారు. ఆర్జీకర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# రాష్ట్రపతితో మంత్రి నారా లోకేష్ భేటీ

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మరియు సహచర ఎంపీ లతో కలిసి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి భేటీ అయ్యారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ఆమోదం తెలుపడం పై రాష్ట్రపతి ముర్ము కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### జువ్వలదిన్నె హార్బర్‌ను

# ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు

ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేస్తాం. మా తీరప్రాంతానికి ద్రోహం చేసింది వైఎస్సార్ కుటుంబమే. జగన్ ఆర్థిక ప్రయోజనాల కోసం నాడు వైఎస్సార్ జీవో 40 ఇచ్చారు. కృష్ణపట్నం పోర్టు- ఓడరేవు మధ్య హార్బర్లు నిర్మించకూడదని జీవో ఇచ్చారు. మత్స్యకారులకు ద్రోహం చేస్తున్న ఆ జీవోను చంద్రబాబు రద్దు చేశారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చొరవతో జువ్వలదిన్నె హార్బర్ మంజూరు చేయించుకున్నాం. 2019 మార్చి 7న ఫిషింగ్ హార్బర్‌కు రూ.288 కోట్లు మంజూరు చేశాం. 2019లో వచ్చిన వైకాపా ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేదు" అని అన్నారు.

### ఆ బిల్లు 21వ శతాబ్దంలో

# అతి ముఖ్యమైన నిర్ణయం

తీసుకువచ్చాం. దానికింద మహిళ పేరు మీదే ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ప్రాధాన్యం ఇచ్చాం" అని అన్నారు. ఇలా మహిళా సాధికారత కోసం తీసుకువచ్చిన పథకాల గురించి ప్రస్తావించారు. తాను కుటుంబ జీవితాన్ని గడపకపోయినా.. ఆ వ్యవహారాలపై అవగాహన ఉందని ప్రధాని సరదాగా వ్యాఖ్యానించారు.

### ఓటు హక్కు సెంటిమెంటే కానీ..

# 'సర్'పై సుప్రీం వ్యాఖ్యలు

పేర్లను తొలగిస్తోందని, ఈ తొలగింపులపై దాఖలైన పిటిషన్లను సకాలంలో విచారించడం లేదని పిటిషనర్లు ఆరోపించారు. "పిటిషనర్లు ఇప్పటికే ట్రైబ్యునళ్లను ఆశ్రయించడంతో.. ప్రస్తుత అభిప్రాయాలు అర్థంలేనివి" అని సుప్రీం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్లను విచారించేందుకే కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు 19 ట్రైబ్యునళ్లు ఏర్పాటయ్యాయి. ఇప్పుడు అవి విచారించాల్సిన అప్పీళ్ల సంఖ్య 30 నుంచి 34 లక్షల వరకు ఉందని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఈ అప్పీళ్లను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరిస్తారా..? లేక గడువు పొడిగిస్తూనే ఉంటారా..? అని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం స్పందిస్తూ.."ఈ దేశంలో ఓటు హక్కు అనేది రాజ్యాంగపరమైనదే కాదు.. అదొక భావోద్వేగపూరితమైన అంశం కూడా. ఇది ప్రజాస్వామ్యంలో భాగం. ఒక ప్రభుత్వాన్ని ఎంచుకోవడంలో కీలకం. అలాగే కాలపరిమితి నిర్ణయించి, ట్రైబ్యునళ్లపై భారం మోపలేం. అధిక సంఖ్యలో ఓటర్లను తొలగించినా.. ఆ తొలగింపు వల్ల ఎన్నికలు ప్రభావితమైతే తప్ప ఎన్నికను రద్దు చేయలేం. న్యాయపరమైన జోక్యం అనేది ఎన్నికలను ప్రోత్సహించేలా ఉండాలి" అని వ్యాఖ్యానించింది. ఇక బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29న రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

### దోపిడీ సొమ్ము నుంచి

# వైకాపా పుట్టింది

వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అవినీతిపరుడైన జగన్‌తో చంద్రబాబు పోరాడాల్సి రావడం బాధాకరమన్నారు. రాజధాని అవసరం లేదనే నాయకుడు కూడా ప్రజలకు అవసరం లేదన్నారు.

### రాజమండ్రి జైలుకు..

# ఉగ్రలింకుల కేసు నిందితులు

వ్యాప్తిపై వివిధ కోణాల్లో ప్రశ్నించారు. బెన్‌ఎక్స్.కామ్, దేశవ్యాప్త ఉగ్ర నెట్‌వర్క్ విస్తరణ యత్నాలపై ప్రశ్నలు సంధించారు. కస్టడీ అనంతరం ఆరుగురు నిందితులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా.. ఈ నెల 20 వరకు రిమాండ్ విధించింది. దీంతో నిందితులను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

### దిగ్బంధనం షురూ..

# ఇరాన్‌కు ట్రంప్ మరో వార్నింగ్

అమెరికా నౌకాదళం భారీగా బలగాలను మోహరించింది. ఇరాన్ పోర్టుల్లోకి వెళ్లే.. బయటకు వచ్చే అన్ని దేశాల నౌకలను హర్మూజ్ వద్ద అడ్డుకుంటామని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. అదే సమయంలో ఇరానేతర పోర్టులకు వెళ్లి వచ్చే వాటికి అంతగా ఆటంకాలు కలిగించబోమని పేర్కొంది. ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్‌తో జరిగిన చర్చలు విఫలమైన నేపథ్యంలో అమెరికా అడ్డుకోవడం ప్రారంభించింది. మరోవైపు, ఓడరేవులు దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇప్పటికే ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామం మరోసారి ఉద్రిక్తతలను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇటువైపు వస్తే నాశనమే: ట్రంప్**

ఇరాన్‌కు చెందిన 158 నౌకలను అమెరికా దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని ట్రంప్ అన్నారు. అవి ఇప్పుడు సముద్ర గర్భంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇరాన్ వద్ద ఉన్న ఫాస్ట్ అటాక్ షిప్స్‌ను ఇప్పటివరకు లక్ష్యంగా చేసుకోలేదని, వాటిని పెద్ద ముప్పుగా భావించడం లేదన్నారు. ఒకవేళ ఆ నౌకలు అమెరికా విధించిన దిగ్బంధనం వైపు వస్తే మాత్రం.. వాటిని వెంటనే నాశనం చేస్తామంటూ 'ట్రూత్ సోషల్'లో పోస్టు పెట్టారు. సముద్ర మార్గం ద్వారా అమెరికాలోకి వచ్చే డ్రగ్స్‌ను 98.2 శాతం వరకు నిలిపివేశామని, డ్రగ్ డీలర్లపై ఏ విధమైన కఠిన చర్యలు తీసుకుంటామో, ఇరాన్ నౌకల విషయంలోనూ అదే విధానాన్ని పాటిస్తామని స్పష్టం చేశారు.

### మాజోలికొస్తే..

# పర్షియన్ గల్ఫ్ రేవులను దిగ్బంధిస్తాం

ప్రాంతమంతటా సముద్ర భద్రత ప్రమాదంలో పడుతుందని హెచ్చరించింది. అమెరికా తమ రేవులను దిగ్బంధిస్తే.. తాము గల్ఫ్ రేవులను మూసివేస్తామనింది. భద్రత ఉంటే అందరికీ ఉండాలని.. లేకపోతే ఎవరికీ ఉండకూడదని ఐఆర్‌జీసీ పేర్కొంది. హర్మూజ్ జలాల్లో భద్రతను పర్యవేక్షిస్తామని ఐఆర్‌జీసీ పేర్కొంది. తమ ఓడరేవులకు ముప్పు కలిగితే ఈ ప్రాంతంలో ఏ ఓడరేవూ సురక్షితంగా ఉండదని వెల్లడించింది. శత్రు దేశాల నౌకలను జలసంధి గుండా వెళ్ళడానికి అనుమతించబోమని స్పష్టం చేసింది. ఇరాన్ అనుమతి పొందిన నౌకలకు మాత్రమే హర్మూజ్‌లోకి ప్రవేశించే వీలు కల్పిస్తామంది. హర్మూజ్‌పై నియంత్రణ కొనసాగించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.

# ఏప్రిల్ 13 నుంచి మక్కాలోకి వారి ప్రవేశంపై ఆంక్షలు

నివాస గుర్తింపు కార్డు, లేదా చెల్లుబాటు అయ్యే హజ్ అనుమతి పత్రాలు లేని వ్యక్తులను మక్కాలోకి అనుమతించబోమని అధికారులు వెల్లడించారు. నిబంధనల అమలు కోసం తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మరో వైపు ఉమ్రా వీసాలపై ఉన్న విదేశీ యాత్రికులు ఏప్రిల్ 18కల్లా దేశం విడిచి వెళ్లాలని సౌదీ అధికారులు ఆదేశించారు. ఆ తేదీ నుంచి మే 31వరకు స్థానిక పౌరులు, గల్ఫ్ సహకార మండలి దేశాల పౌరులతో సహా అన్ని వర్గాల వారికి ఉమ్రా అనుమతుల జారీని నిలిపివేయనున్నట్లు తెలిపారు. చెల్లుబాటు అయ్యే హజ్ వీసాలు ఉన్నవారికి మాత్రమే ఏప్రిల్ 18 నుంచి మక్కాలోకి ప్రవేశం కల్పిస్తామన్నారు. హజ్ సీజన్‌లో కార్మికులకు ఇచ్చే అనుమతులను ఎలక్ట్రానిక్ పోర్టల్‌ల ద్వారా జారీ చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

# భానుడు భగ భగ

ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఇక రాయలసీమ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేసింది. వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు రాకపోవడం మంచిదని వాతావరణశాఖ సూచనలు చేసింది.

**వచ్చే రెండు రోజులు జాగ్రత్త**

రానున్న రెండ్రోజుల పాటు రాష్ట్రంలో తీవ్ర వడగాలులు వీస్తాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. సోమవారం 51 మండలాల్లో తీవ్ర వడగాలులు ఉంటాయని, ఇక మంగళవారం 53 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 57 మండలాల్లో వడగాలులు వీస్తాయని తెలిపారు. రానున్న రెండు రోజుల వాతావరణం చూస్తే.. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వడగాలులు ప్రభావం ఉంటుందని స్పష్టం చేశారు. ఇక ఆదివారం రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కడప జిల్లా పొట్టిపాడులో 43.8 డిగ్రీల సెల్సియస్ అత్యధిక ఉష్ణోగ్రత నమోదవ్వగా.. తిరుపతి జిల్లా వరదయ్యపాలెంలో 43.1 డిగ్రీ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక నంద్యాల రూరల్ మండలంలో 42.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అయితే ఏప్రిల్‌లోనే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరుకోగా.. మే నెలలో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది.

**22 వరకు మండుటెండలు**

ఇక తెలంగాణలో ఈ నెల 22వ తేదీ వరకు భానుడి ప్రతాపం తీవ్ర స్థాయిలో ఉంటుందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల వరకు నమోదవుతాయని స్పష్టం చేసింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించింది. బయటకు వెళితే తలకు గ్యాప్, గొడుగు లాంటివి వాడాలని తెలిపింది. ఇక వాటర్, జ్యూస్‌లు లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించింది. ఇక హైదరాబాద్‌లో 40 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎండ ప్రభావం క్రమంలో మధ్యాహ్న వేళల్లో రోడ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత కృషి చెయ్యాలి

### కాకినాడ జిల్లా ఏఎస్పీ దేవరాజ్ పాటిల్



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత కృషి చెయ్యాలని కాకినాడ జిల్లా ఏఎస్పీ దేవరాజ్ పాటిల్ మానిషి అన్నారు. మంగళవారం జరుగనున్న అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు పురష్కరించుకుని సోమవారం ఏఎస్పీ దేవరాజ్ పాటిల్ మానిషి మండలం గొల్లపాలెం, సెలపాక గ్రామాలలో పర్యటించి అంబేడ్కర్ జయంతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ అంబేడ్కర్- మందిరంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా నేరాల అదుపునకు అవకాశం ఉంటుందన్నారు. శలపాకలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు పురష్కరించుకుని స్థానిక యువకులు ఏర్పాటు చేసిన రంగవల్లి పోటీలను ఏఎస్పి పరిశీలించి నిర్వాహకులను, మహిళలను అబినందించారు. కార్యక్రమంలో ఎస్సై ఎం మోహన్ కుమార్,సిబ్బంది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ముకులూరులో గ్రామస్తుల చేతిలో

# ఒకని దుర్మరణం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం ఉప ప్రణాళిక పరిధి రాఘవపట్నం పంచాయతీలోని ముకులూరులో సోమవారం రాత్రి ఓ వ్యక్తి కత్తితో వీరంగం సృష్టించాడు. తన జీడి తోటలోని జీడి పిక్కలను ఎవరో దొంగిలించారంటూ గంగరాజు అనే వ్యక్తి మద్యం సేవించి కత్తితో గ్రామంలోని కొంత మందిపై హల్ చల్ చేశాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కోటమ్మ రమణ, చిన్నబ్బాయి గాయ పడ్డారు. ఎర్రబ్బాయికి ఏవిధమైన గాయాలూ కాలేదు. హల్చల్ చేస్తున్న గంగరాజును ఆపేందుకు గ్రామస్థులు అతనిపై దాడి చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో గంగరాజు ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# యూకేలో శాశ్వత నివాసానికి పదేళ్లు..




**విశ్వం వాయిస్ న్యూస్ :** యూకేలో శాశ్వత నివాసం కోరే వలసదారులకు నిబంధనలు కఠినతరం కానున్నాయి. ఈ మేరకు ఆ దేశ హోంశాఖ మంత్రి షబానా మహమూద్ సూచనప్రాయంగా వెల్లడించారు. దీని ప్రకారం.. 'శాశ్వత నివాస అనుమతి' కోసం దరఖాస్తు చేసుకునే వలసదారులకు ప్రస్తుతమున్న 5 ఏళ్ల నివాస గడువును 10 ఏళ్లకు పెంచేందుకు సిద్ధమయ్యారు. మరికొన్ని విభాగాల కింద వలసదారులు శాశ్వత నివాసం కోసం ఇకపై 20 ఏళ్లు ఎదురుచూడాల్సి రావొచ్చు. మరోవైపు అర్హత నిబంధనలు కూడా కఠినతరం చేయనున్నారు. వలసదారులకు నేర చరిత్ర ఉండకూడదు. ఆంగ్లభాషా ప్రమాణాలు ఉన్నతస్థాయిలో ఉండాలి. గత మూడేళ్లుగా ఏటా 12,570 పౌండ్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తూ ఉండాలి అనే నిబంధనలు ఉన్నాయి. ఈ కొత్త రూల్స్ అమల్లోకి వస్తే.. ఫుల్‌టైమ్ ఎంప్లాయ్‌మెంట్ అవకాశం తక్కువగా ఉన్నవారు, శరణార్థులు, ఫ్యామిలీ వీసాదారులు, వర్క్ వీసాలపై ఆధారపడినవారిపై ప్రభావం ఎక్కువగా ఉండనుంది. అయితే వ్యక్తిగత పరిస్థితుల ఆధారంగా పది సంవత్సరాల బేస్‌లైన్ మారొచ్చని సమాచారం. ఎన్‌హెచ్ఎస్ నర్సులు, వైద్యులు, 1,25,140 పౌండ్ల కంటే ఎక్కువ ఆర్జించే అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగులు మూడు లేదా ఐదేళ్ల తర్వాత శాశ్వత నివాసానికి అర్హత పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఎడిటర్ వాయిస్

## ఇక.. గ్రేటర్ విజయవాడ.. టీడీపీకి లాభమెంత..?

విజయవాడ మహానగరాన్ని మరింత విస్తరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న విజయవాడ ను గ్రేటర్ విజయవాడ గా మార్చాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. ఈ క్రమంలో చుట్టుపక్కల ఉన్న 70- 80 గ్రామాల వరకు విజయవాడలో విలీనం చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. తద్వారా విజయవాడ నగర పరిధి భారీ స్థాయిలో పెరగనుంది. దీనిలోకి గన్నవరంలోని పలు ప్రాంతాలు అదేవిధంగా పనమలూరులో నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు కూడా కలవనున్నాయి.

తద్వారా గ్రేటర్ విజయవాడను విస్తరించి రాజధానికి అనుసంధానం చేయాలన్నది ప్రభుత్వం ఆలోచనగా ఉంది. ఇప్పటికే కృష్ణ నదిపై ప్రకాశం బ్యారేజీకి సమాంతరంగా మరో బ్యారేజీని నిర్మించనున్నారు. దీనికి కూడా టెండర్లు పిలిచారు. తద్వారా విజయవాడ నగరానికి అమరావతికి మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. అయితే, గ్రేటర్ విజయవాడ ఏర్పడటం వల్ల రాజకీయంగా టిడిపికి ఎలాంటి ప్రయోజనం జరుగుతుందని ప్రధాన చర్చ. గతంలో జిల్లా విభజన ద్వారా కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం ద్వారా తమ మేలు జరుగుతుందని వైసీపీ అంచనా వేసుకుంది.

కానీ గత ఎన్నికల్లో అది విఫలమైన విషయం తెలిసిందే. ఇప్పుడు విజయవాడను గ్రేటర్ విజయవాడ గా మార్చడం వల్ల టిడిపికి ఏమైనా ప్రయోజనం ఉంటుందా లేకపోతే అసలు ఏం జరుగుతుంది అనేది ఆ పార్టీకి సంబంధించిన కీలక నాయకుల మధ్య చర్చ నడుస్తోంది. ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అంశాలను తీసుకుంటే ఇటు హైదరాబాద్ దిశగా గొల్లపూడి వైపు, గన్నవరం వైపు వచ్చేసరికి నున్న, అదే విధంగా విజయవాడ బెంజ్ సర్కిల్ దాటిన తర్వాత కానూరు వరకు మాత్రమే ఈ పరిధి విస్తరించి ఉంది.

దీనిని ఇప్పుడు అటు కంకిపాడు వరకు.. ఇటువైపు దాదాపు గన్నవరం దాకా అలాగే గుంటుపల్లి ఇబ్రహీంపట్నం వరకు కూడా విజయవాడ నగర పరిధిని విస్తరించాలని నిర్ణయించుకున్నారు. ఇవన్నీ టీడీపీకి అనుకూలంగా ఉన్న నియోజకవర్గాల్లో జరుగుతున్న మార్పులు కావడంతో తమకు మేలు జరుగుతుందని ఆయా పార్టీ వర్గాల మాట. గ్రామాలను విజయవాడలో కలపాలని కొన్ని గ్రామాల ప్రజలు కోరుతుంటే మరికొన్ని గ్రామాలు మాత్రం వద్దని జిల్లా పరిధిలోనే ఉంటామని చెబుతున్నాయి. ఇట్లా భిన్నమైనటువంటి అంశాలు తెరమీదకు వచ్చాయి. అయినప్పటికీ గ్రేటర్ విజయవాడ ను విస్తరించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. దీనివల్ల నగర పరిధి పెరిగి రాజధానికి అనుసంధానం ఏర్పడుతుందని ప్రభుత్వం చెబుతోంది. తద్వారా రాజధాని పరిధిలోనే విజయవాడ నగరం కూడా కొనసాగుతుందని భావిస్తోంది. ఇది పార్టీ పరంగా తమకు మేలు చేస్తుందని నాయకులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియను వచ్చే ఏడాది నాటికి పూర్తిచేయాలని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం స్పష్టం చేసింది. గన్నవరం, నూజివీడు, పెనమలూరు, మైలవరం వంటి కీలక నియోజకవర్గాలకు సంబంధించిన 70 నుంచి 80 గ్రామాలు విజయవాడలో విలీనం కానున్నాయి. తద్వారా



విజయవాడ నగరపాలక సంస్థకు ఆదాయం పెరగడంతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందని రహదారులు విద్యుత్ సౌకర్యం ఇంటింటికి నీరు పారిశుధ్యం మెరుగుపడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. అంతేకాదు రాజధానికి అనుసంధాన నగరంగా కూడా విజయవాడ ఉంటుందని అంచనా వేస్తోంది.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## కేరళలో అజీజ్.. ఏపీలో విశ్వనాథ్

### ఒంటరి మహిళలే లక్ష్యంగా నేరాలు

### తిరుపతి జిల్లాలో నలుగురిని హత్యచేసి, నగల దోపిడీ - అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు



**తిరుపతి(నేరవిభాగం), విశ్వం వాయిస్ న్యూస్ :** కేరళ నుంచి తప్పించుకుని వచ్చి.. పేరు మార్చుకొని 8 ఏళ్లుగా తిరుపతి జిల్లాలో నివాసముంటూ.. ఒంటరి మహిళలను అంతమొందించి.. బంగారు నగలను దోచేస్తున్న అంతర్రాష్ట్ర దొంగను తిరుపతి పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. నిందితుడిపై కేరళలో పలుచోట్ల ఇదే తరహా కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో తిరుపతి జిల్లా రామచంద్రాపురం పీఎస్ పరిధిలో జరిగిన ఓ మహిళ హత్య కేసులో ఈ అంతర్రాష్ట్ర దొంగను అదుపులోకి తీసుకుని విచారించగా.. 21 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఈ కేసు వివరాలను ఎస్పీ సుబ్బరాయుడు మీడియాకు వివరించారు. కర్ణాటకలోని అజ్జావర గ్రామానికి చెందిన అజీజ్ (39) యుక్త వయసులోనే దోపిడీలకు అలవాటు పడ్డాడు. ఒంటరి మహిళలను హతమార్చి, నగలు దోచుకొనేవాడు. ఈ నేరాలపై కర్ణాటకలో 4, కేరళలో 6 కేసులు నమోదయ్యాయి. 2018లో ఓ హత్య కేసులో కేరళ పోలీసులు అదుపులోకి తీసుకోగా, తప్పించుకుని పారిపోయాడు. నిందితుడిపై అక్కడి పోలీసులు రూ.2 లక్షల రివార్డు కూడా ప్రకటించారు.

**పేరు మార్చుకుని, తిరుపతిలో అడ్డా:** కర్ణాటకలోని కలబురిగికి చెందిన విశ్వనాథ్ అలియాస్ ప్రశాంత్ గుర్తింపు కార్డును అజీజ్ తనదిగా మార్చుకున్నాడు. తిరుపతిలో విశ్వనాథ్ పేరుతో చలామణి అవుతున్నాడు. వెదురుకుప్పం మండలానికి చెందిన రాజమ్మతో సహజీవనం చేస్తూ, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఎవరికీ అనుమానం రాకుండా అదును దొరికినప్పుడు నేరాలకు పాల్పడేవాడు. రాజమ్మ సహకారంతో తిరుపతి పరిధిలోని ఆర్‌సీ పురం, తిరుచానూరు, పిచ్చాటూరు పీఎస్‌ల పరిధిలోని నలుగురు ఒంటరి మహిళలను హత్య చేసి బంగారు ఆభరణాలు దోచుకున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి నుంచి 127.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 48 గ్రాముల వెండి వస్తువులు, ఆటో స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీలు శ్యామ్‌సుందర్, రవికుమార్, సీఐలు శివకుమార్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, సునీల్‌కుమార్, రవీంద్ర, ఎస్ఐలు నాగార్జునరెడ్డి, చిరంజీవి, సుభాన్ నాయక్, మల్లయ్య, సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

## అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్య



**దమ్మపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మందలపల్లి గ్రామానికి చెందిన అడపా నరసింహారావు(45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ ఏడాది 130 ఎకరాలు కౌలుకు తీసుకొని కమర్షియల్ మొక్కజొన్న సాగు చేశారు. ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. పెట్టుబడి పరిమితి దాటిపోయింది. దీంతో కొద్దిరోజులుగా తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. వీటికి అనారోగ్య సమస్యలు తోడు కావడంతో ఆదివారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి భార్య కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనారోగ్యమంటూ అర్ధరాత్రి వచ్చి..

## కర్రలతో కొట్టి ఆర్ఎంపీ హత్య

### ప్రకాశం జిల్లాలో దారుణం



**ధర్మవరం(అద్దంకి), విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్ఎంపీ ఇంటికి అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు వచ్చి తలుపు తట్టారు. తాము అనారోగ్యంతో బాధపడుతున్నామని, అత్యవసర వైద్యం చేయాలని కోరారు. దీంతో మేల్కొన్న ఆర్ఎంపీ తలుపు తీశారు. ఒక్కసారిగా ఇంట్లోకి దూసుకొచ్చిన దుండగులు.. ఆయన కంట్లో కారం కొట్టి విచక్షణారహితంగా కర్రలతో దాడి చేసి హత్య చేశారు. ప్రకాశం జిల్లా అద్దంకిలో జరిగిన ఈ హత్యోదంతంపై దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ కథనం.. ధర్మవరం గ్రామానికి చెందిన మెడగం కోటిరెడ్డి (47) ఆర్ఎంపీగా స్థిరపడ్డారు. ఆయనకు భార్య ఆదిలక్ష్మితో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిద్దరికీ వివాహం కాగా, ఇంట్లో దంపతులు మాత్రమే ఉంటున్నారు. కోటిరెడ్డి కొన్నిరోజుల క్రితం బ్రహ్మంగారి మాల వేసుకున్నారు. శనివారం ఆయన ఇంట్లో ఉండగా అర్ధరాత్రి 1.30 దాటిన తర్వాత మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు వైద్యం కోసం వచ్చినట్లు నటించారు. తలుపు తీయగానే కోటిరెడ్డిని హత్య చేశారు. ఆ దారుణం చూసిన ఆదిలక్ష్మి స్పృహ కోల్పోయారు. కొంతసేపటికి తేరుకున్న ఆమె బంధువులకు, పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి తమ్ముడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కోటిరెడ్డి బ్రహ్మంగారి మాలలో ఉండటంతో.. రోజూ రాత్రి గ్రామంలోని కల్యాణ మండపంలో నిద్రిస్తున్నారని.. శనివారం మాత్రమే ఇంటికి వచ్చినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

## నువ్వే చంపేస్తావని అనుకోలేదమ్మా

### ఇద్దరు పిల్లలను హత్య చేసిన తల్లి

### అనంతరం ఆమె కూడా ఆత్మహత్యాయత్నం



**రాయగడ పట్టణం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆ అక్కాతమ్ముడు తమ భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్నారు. బోలెడు ఆశలతో జీవిస్తున్నారు. రోజులాగే అమ్మా నాన్నల చెంత ఇంట్లో నిద్రపోయారు. ఎప్పటిలాగే పొద్దున లేస్తామనుకున్న తమకు అదే చివరి రోజు అవుతుందని, జన్మనిచ్చిన తల్లే తమ ఊపిరితీస్తుందని ఊహించలేకపోయారు. కారణాలేంటో గానీ, ఇద్దరు కన్నబిడ్డలను హత్య చేసి, తానూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది ఆ తల్లి. ఒడిశాలోని ఝార్సుగుడలో జరిగిన ఈ దారుణంపై పోలీసుల కథనం మేరకు.. ఎయిర్‌పోర్ట్ పోలీసుస్టేషన్ పరిధి తంగరపల్లి గ్రామానికి చెందిన రంజిత ఓరం అనే మహిళ ఈ నేరానికి పాల్పడింది. ఇంట్లో అందరూ పడుకున్న సమయంలో శనివారం అర్ధరాత్రి భర్తను లేపి బయటకు రమ్మని పిలిచింది. అనంతరం ఆమె లోపలికెళ్లి తలుపులు మూసి కుమార్తె జిజ్ఞాస(10), కుమారుడు బిభాన్ను(6)లపై పదునైన ఆయుధంతో దాడి చేసింది. పిల్లలిద్దరూ అక్కడే ప్రాణాలొదిలారు. తర్వాత రంజిత గొంతు కోసుకుని ఆత్మహత్యకు యత్నించింది. కేకలు విన్న ఆమె భర్త ఇరుగుపొరుగు వారి సాయంతో తలుపులు విరగ్గొట్టి లోపలికెళ్లి చూడగా, కొన ఊపిరితో ఉంది. ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు. రంజిత ఎందుకు ఇంతటి దారుణానికి ఒడిగట్టిందన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 'వీడీసీ' జరిమానా విధించిందని యువకుడి ఆత్మహత్య



**మామడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గొడవ విషయంలో గ్రామాభివృద్ధి సంఘం (వీడీసీ) జరిమానా విధించడంతో మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 10న నిర్మల్ జిల్లా మామడ మండలం తాంద్ర గ్రామంలో మద్యం విషయంలో షేక్ జుబేర్(22)కి కె.శెట్టి అనే వ్యక్తితో గొడవ జరిగింది. ఈ తగాదాలోకి మరో ముగ్గురు స్థానికులు వచ్చి ఘర్షణ పడ్డారు. ఈ సంఘటనపై మరుసటి రోజు గ్రామంలో పంచాయతీ జరిగింది. అందులో వీడీసీ సభ్యులు జుబేర్‌కు జరిమానా విధించి మందలించారు. దీంతో మనస్తాపం చెందిన అతను ఇంటికి వచ్చి పురుగుమందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నలుగురు గ్రామస్థులతో పాటు ఐదుగురు వీడీసీ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు సీఐ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. చట్ట విరుద్ధంగా తీర్పులు ఇవ్వడం, జరిమానాలు విధించే అధికారం వీడీసీలకు లేదని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## ఈత నేర్చుకోవడానికని వెళ్లి జలసమాధి

### వాగులో మునిగి ముగ్గురు బాలల మృతి



**పెదబయలు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈత నేర్చుకోవడానికి గ్రామ సమీపంలో ఉన్న వాగులోకి దిగిన ఐదుగురు చిన్నారుల్లో ముగ్గురు జలసమాధి అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో ఆదివారం ఈ విషాదఘటన చోటుచేసుకుంది. సీకరి పంచాయతీ పన్నెడ గ్రామానికి చెందిన కోడా ప్రదీప్(10), పాంగి బబ్లు(10), గల్లొంగి హర్షిత్(11), పాంగి నవీన్, కోడా కార్తిక్ ఆదివారం మధ్యాహ్నం లకేయిపుట్టు వద్ద ఉన్న మత్స్యగెడ్డ వద్దకు వెళ్లారు. సరదాగా ఈత నేర్చుకుందామని అందులోకి దిగారు. ఐదుగురూ ఒకరినొకరు పట్టుకొని నీటిలో మునిగిపోతూ కేకలు వేయడంతో.. వారి అరుపులు విని సమీపంలోని మత్స్యకారులు అక్కడికి వచ్చి.. వెంటనే కాపాడే యత్నం చేశారు. ఈ క్రమంలో నవీన్, కార్తిక్‌లను ప్రాణాలతో ఒడ్డుకు చేర్చినా.. ప్రదీప్, బబ్లు, హర్షిత్‌లు మృత్యువాతపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై వెంకటేశ్ ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీశారు. చిన్నారుల మృతితో గ్రామంలో రోదనలు మిన్నంటాయి.

## ప్రతిరోజూ కొబ్బరి నీరు తాగితే మీ శరీరంలో జరిగేది ఇదే..!




కొబ్బరి నీరు వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో, చర్మ సౌందర్యాన్ని, జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ సమస్యలు, కిడ్నీలో రాళ్లు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లకు కూడా ఇది మేలు చేస్తుంది. అయితే, పొటాషియం అధికంగా ఉన్నవారు, తీవ్ర డయాబెటిస్, థైరాయిడ్ సమస్యలున్నవారు పరిమితంగా తీసుకోవాలి. లేత కొబ్బరి నీరు ఉత్తమం. ఎండాకాలం వచ్చిందంటే శరీరానికి కావలసిన ద్రవాలు అందించడం అత్యవసరం. ఈ సమయంలో కొబ్బరి నీరు ఒక సహజసిద్ధమైన, ఆరోగ్యకరమైన పానీయంగా నిలుస్తుంది. వేసవికాలంలో శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి కొబ్బరి నీరు అద్భుతమైన పానీయం అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కొబ్బరినీటిలో పొటాషియం, మెగ్నీషియం, ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎలక్ట్రోలైట్‌లను సమతుల్యం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే.. కొబ్బరి నీటి ప్రయోజనాలు, ఎవరు తీసుకోవాలి, ఎవరు జాగ్రత్తగా ఉండాలి అనే విషయాలను ఈ కథనంలో తెలుసుకుందాం..

**ఆరోగ్య ప్రయోజనాలు :** కొబ్బరి నీరు శరీరానికి అద్భుతమైన హైడ్రేటింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది పొటాషియం, విటమిన్ సి వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది.

**చర్మం - జుట్టు ఆరోగ్యం :** కొబ్బరి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతంగా మారి, నిగనిగలాడుతుంది. జుట్టు కుదుళ్లను బలపరిచి, ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఇది ముడతలను ఆలస్యం చేయడంలో కూడా సహాయపడుతుంది.

**గుండె ఆరోగ్యం :** కొబ్బరి నీరు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. లేత కొబ్బరిలో ఉండే క్రీమ్ కూడా గుండెకు మేలు చేస్తుంది.

**జీర్ణక్రియ - కిడ్నీ ఆరోగ్యం :** జీర్ణక్రియ సమస్యలున్న వారికి కొబ్బరి నీరు ఉపశమనాన్ని ఇస్తుంది. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు రోజుకు రెండు, మూడు కొబ్బరి బోండాలు తాగితే రాళ్లను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది నీటితో పాటు శరీరంలోని రాళ్లను బయటకు పంపడానికి తోడ్పడుతుంది.

**మూత్రనాళ ఇన్ఫెక్షన్లు (యూటీఐ) :** తరచుగా యూటీఐ సమస్యలున్న వారికి కొబ్బరి నీరు చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఒక గ్లాసు కొబ్బరి నీటిలో ఒక స్పూన్ ధనియాల పొడి కలిపి ఉదయం, సాయంత్రం తాగితే యూటీఐ సమస్యలు త్వరగా తగ్గుతాయి.

**సహజ ఎలక్ట్రోలైట్ :** కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. ముఖ్యంగా అథ్లెట్లు, స్పోర్ట్స్‌లో ఉన్నవారికి డీహైడ్రేషన్ నుండి రక్షిస్తుంది.

**వడదెబ్బ నివారణ :** వేసవిలో బయట ఎక్కువగా తిరిగేవారికి వడదెబ్బ తగలకుండా కొబ్బరి నీరు నిరోధిస్తుంది.

**ఇతర ప్రయోజనాలు :** డయేరియా, లూజ్ మోషన్స్, అసిడిటీ, అల్సర్స్ వంటి సమస్యలున్న వారికి కూడా కొబ్బరి నీరు సిఫార్సు చేయబడుతుంది. చిన్న పిల్లలకు కూడా ఇది ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇవ్వవచ్చు.

### ఎవరు జాగ్రత్తగా ఉండాలి లేదా తీసుకోకూడదు?

కొబ్బరి నీరు సాధారణంగా అందరికీ మంచిదే అయినప్పటికీ, కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి:

**పొటాషియం అధికంగా ఉన్నవారు/కిడ్నీ సమస్యలు :** కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది. కాబట్టి, పొటాషియం నియంత్రణ అవసరమయ్యే కిడ్నీ సమస్యలు న్నవారు దీనిని తీసుకోకూడదు.

**డయాబెటిస్ ఉన్నవారు :** హై డయాబెటిక్ పేషెంట్లు కొబ్బరి నీటిని పరిమితంగా, లేత కొబ్బరి నీరు మాత్రమే తీసుకోవాలి. గుజ్జు లేని నీరు డయాబెటిస్ రోగులకు మంచిది.

**థైరాయిడ్ సమస్యలు :** థైరాయిడ్ ఉన్నవారు కూడా కొబ్బరి నీటిని అధికంగా తీసుకోకూడదు. వారానికి రెండు లేదా మూడు బోండాలు పర్వాలేదు.

**అతిగా తీసుకోవడం :** ఏదైనా అతిగా తీసుకుంటే మంచిది కాదు. కొబ్బరి నీటిని కూడా అధిక మోతాదులో కాకుండా, నియంత్రిత పద్ధతిలో తీసుకోవాలి.

### కొబ్బరి నీళ్లు తాగడానికి సరైన సమయం:

వేసవిలో ఉదయం లేవగానే కొబ్బరి నీరు తాగడం చాలా మంచిది. ఇది రోజును శక్తివంతంగా ప్రారంభించడానికి సహాయపడుతుంది. అయితే, చలికాలంలో ఉదయం పూట కొబ్బరి నీరు తాగడం జలుబు లేదా గొంతు సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, వాతావరణ పరిస్థితులను బట్టి తీసుకోవడం ఉత్తమం. కొబ్బరి నీరు కేవలం ఒక పానీయం కాదు, అది వేసవిలో ఆరోగ్యానికి, సౌందర్యానికి రక్షాకవచం. దాని ప్రయోజనాలను సరిగ్గా అర్థం చేసుకుని, సరైన పద్ధతిలో తీసుకుంటే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## సమ్మర్ సంజీవని ఫ్రూట్ ఇదే!

### డీహైడ్రేషన్ నుంచి కాపాడటంలో దీని తర్వాతే ఏదైనా..

వేసవి కాలం వచ్చేసింది. ఎండలు తీవ్రమవుతున్న కొద్దీ మన శరీరంలోని నీటి శాతం చెమట రూపంలో వేగంగా తగ్గిపోతుంది. కేవలం నీళ్లు తాగడం మాత్రమే కాకుండా, మనం తీసుకునే ఆహారం ద్వారా కూడా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవచ్చు. వేసవి పండ్ల గురించి మాట్లాడేటప్పుడు అందరికీ మొదటగా గుర్తొచ్చేది 'పుచ్చకాయ'. దాదాపు 91 నుండి 92 శాతం నీటిని కలిగి ఉండే పుచ్చకాయ, ఎండల బారి నుండి మనల్ని రక్షించే అద్భుతమైన ఫలమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ కేవలం దాహాన్ని తీర్చడమే కాకుండా, శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందిస్తుంది. ఎండలో తిరిగేటప్పుడు వచ్చే అలసట, తలనొప్పి వంటి సమస్యలను నివారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో పుచ్చకాయను ఎందుకు తప్పనిసరిగా తీసుకోవాలో, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, ఇతర నీటి శాతం అధికంగా ఉండే ఆహార పదార్థాల గురించి వివరంగా తెలుసుకుందాం.

### ఎందుకు ప్రత్యేకం?

పుచ్చకాయలో ఉండే అత్యధిక నీటి శాతం మరియు ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడతాయి. ఎండ వేడి వల్ల కలిగే అలసట, మైకము వంటి లక్షణాలను ఇది తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి మరియు లైకోపిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఎండ వల్ల దెబ్బతినే చర్మాన్ని రక్షించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తాయి. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారు కూడా దీనిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. ఇది కడుపుని నిండుగా ఉంచుతూనే శరీరాన్ని తేలికగా ఉంచుతుంది. పుచ్చకాయను ఉదయం పూట



స్నాక్‌లా తీసుకోవడం లేదా పండ్ల ముక్కలతో కలిపి సలాడ్‌లా తీసుకోవడం మంచిది. ఎటువంటి చక్కెర కలపకుండా తాజాగా జ్యూస్ చేసుకుని తాగవచ్చు. దీనికి కొద్దిగా పుదీనా ఆకులు కలిపితే రుచితో పాటు చలువ కూడా చేస్తుంది. వేసవిలో వచ్చే ఇతర పండ్లైన కర్బూజ (90%), స్ట్రాబెర్రీ (91%), ఆరెంజ్ (87%) మరియు పైనాపిల్ (86%) లలో కూడా నీటి శాతం ఎక్కువే ఉన్నప్పటికీ, పుచ్చకాయ వీటన్నింటికంటే ముందంజలో ఉంది.

### దోసకాయ - అసలైన హీరో

అయితే, చాలామంది పండ్ల జాబితాలో దోసకాయను మర్చిపోతుంటారు. నిజానికి దోసకాయలో 95 నుండి 96 శాతం వరకు నీరు ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం వంటి ఖనిజాలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు డీహైడ్రేషన్ బారిన పడకుండా శరీరాన్ని అద్భుతంగా కాపాడతాయి. కాబట్టి పుచ్చకాయతో పాటు దోసకాయను కూడా మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల వేసవి తాపాన్ని సులభంగా అధిగమించవచ్చు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు అంబేద్కర్ అవార్డు ప్రదానం

### ట్రాన్స్‌-కో ఎస్ఈ తిలక్ కుమార్‌కు పూలే ఆంబేద్కర్ సేవా పురస్కారం







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పూలే ఆంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు సారధ్యంలో శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ప్రముఖులకుపూలే-అంబేద్కర్ పేరిట అవార్డులు అందచేశారు.రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ కు ఆంబేద్కర్ అవార్డు,ట్రాన్స్- కో జిల్లా ఎస్ఈ కె.తిలక్ కుమార్ కు పూలే ఆంబేద్కర్ సేవా పురస్కారం అందచేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం చేజిక్కించుకున్నప్పుడే ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. దాని కోసం అంతా కృషి చేయాలని కోరారు..బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఐక్యతకు కృషి చేస్తున్న ప్రముఖులకు ఈ అవార్డులు అందచేయడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు.. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఉభయ తెలుగు రాష్ట్రాల దళిత సేన అధ్యక్షుడు జె.బి.రాజు, జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ, తెలంగాణ మహిళా చైర్ పర్సన్ ఖండవల్లి లక్ష్మి, బత్తుల కరుణ,కాశి నవీన్ కుమార్,కప్పల వెలుగు కుమారి,మత్స్యేటి ప్రసాద్, పిల్లి నిర్మల,దాలిపర్తి వేమన,సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ గుమ్మడి సమర్పణరావు, వైస్ చైర్మన్ ఎల్.వి.ప్రసాద్,జిల్లా అధ్యక్షుడు జార్జి ఆంటోని, కోశాధికారి రాచర్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బత్తిన ఏడుకొండలు, కార్యదర్శి పోలవరపు రాము, సంఘం నాయకులు ఉప్పిడి గంగాధరరావు, వాసంశెట్టి నాగేంద్ర,పలివెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో దేశ సార్వభౌమత్వం తాకట్టు

**- లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా విశాల ప్రతి ఘటనోద్యమాలు**
**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు - ఉత్సాహంగా సిఐటియు 12వ జిల్లా మహాసభలు ప్రారంభం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశ సార్వభౌమత్వాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తాకట్టుపెడుతోందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వనరులను, కార్మికుల హక్కులన కార్పొరేట్లకు దోచిపెట్టడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నాయని మండిపడ్డారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకుని సంఘటిత విశాల ఉద్యమాలకు ఈ మహాసభ దిశా, నిర్దేశం చేయనుందని ఎ.వి.నాగేశ్వరరావు అన్నారు. సిఐటియు 12వ జిల్లా మహాసభలు సోమవారం ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. గోదావరి ఒడ్డున గల వైఎంవిఎ అసోసియేషన్ హాలు ఈ కార్యక్రమానికి వేదికైంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభలో ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా - ఇజ్రాయెల్ చేస్తున్న దురాక్రమణ గురించి వివరించారు. ఇరాన్ అధినేత ఖమేని హత్య, వెనిజులా అధ్యక్షులు మధురో అతని భార్యను అదుపులోకి తీసుకోవటం వంటి పరిణామాలు సామ్రాజ్యవాద దురఃహ ంకారాన్ని దర్పణం పడుతున్నాయని అన్నారు. ఇటువంటి పరిణామాలకు వ్యతిరేకంగా ప్రపంచంలో అనేక దేశాలు ప్రశ్నిస్తున్నాయని వివరించారు. తాజాగా జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో అమెరికా ప్రజలు సైతం తమ అధ్యక్షులు పాలనకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారని గుర్తు చేశారు. భారత దేశానికి అనేక దశా బ్ధాలుగా ఇరాన్ మిత్ర దేశంగా ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం యుద్ధంపై నోరుమెదపకపోవటం శోచనీయం అన్నారు. యుద్ధం ప్రభావంతో దేశంలో ఏర్పడిన గ్యాస్ కొరత వంటింట్లో చిచ్చుపెట్టడంతో పాటు హెటల్స్ , రెస్టారెంట్స్, చిరువ్యాపారాలు, భవన నిర్మాణం తదితర రంగాలపై తీవ్ర ప్రభావం చూపించిందని అన్నారు ఫలితంగా ఆయా రంగాలలో పని చేసే లక్షలాది మంది కార్మికులకు ఉపాధి దూరమవుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్స్ ప్రభావం ఒకొక్కటిగా వివరించారు. సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ పనిగంటలు పెంపు, వేతనాల కోత, పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ సౌకర్యాలను ప్రస్తావించకుండా రాత్రి వేళ పనిచేలు ఎంచుకునేలా అవకాశాలు కల్పించటం, కంపెనీలు ఇష్టారీతిన లేఆఫ్లు ప్రకటించేందుకు వీలుగా వెసులు బాటు కల్పించడం వంటివి కార్మికుల హక్కులపై తీవ్రమైన దాడిగా అభివర్ణించారు. రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం మోడీ పాలనకు వంత పలుకుతోందని మండిపడ్డారు. గూగుల్ తదితర సంస్థలకు కారు చౌకగా భూములు కట్టబెట్టడాన్ని ఉదాహరణగా చెప్పారు. అదే విధంగా ఇటీవల పనిగంటలను పెంచుతూ తీసుకఎన్న నిర్ణయాన్ని గుర్తు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన విత్తన సవరణ చట్టం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభా వం చూపనుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనలోకీలక భూమిక పోషించిన జాతీయ గ్రామీణ ఉపాది హామీ చట్టం రద్దు చేసి గ్రామ్ జీ పథకం అమలు చేయటం గ్రామీణ ప్రజలను ఉపాధికి దూరం చేయటమేనని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చటమే లక్ష్యంగా కర్షకులు, కార్మికల భవిష్యత్తును తాకట్టు పెడుతున్నారని అన్నారు. మరోవైపు మతం పేరుతో ప్రజల ఐక్యత మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇటీవల ఆకివీడు, గతంలో అంతర్వేది రాష్ట్రంలో పలు ఘటనలను ఈ సందర్భంగా ఏ.వి.నాగేశ్వరరావు వివరించారు. ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తున్నాయని అన్నారు. సిఐటియుపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. పాలక వర్గాల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజందరినీ సంఘటితం చేయాలని అన్నారు. రాబోయే రోజులలో సంఘం విస్తరణతో పాటు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా సమరశీల పోరటాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా మహాసభలో బి.పవన్ జిల్లాలో 3 సంవత్సరాల కాలంలో జరిపిన ఉద్యమాలు, పోరాటాలుపై నివేదికను ప్రవేశపెట్టారు. ప్రతినిధులు అందరూ నివేదికపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. యుటిఎఫ్ రాష్ట కార్యదర్శి పి.జయకర్ , యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ లు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ ప్రభావం ఉపాధ్యాయ రంగంపైనా ఉందని వివరించారు. బోధన కుంటుపడటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరం కానుందని అన్నారు. సిఐటియు నిర్వహించే పోరాటాలకు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అరుణకుమారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. అరుణ్, ఎస్ఎస్ మూర్తి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జె.రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సుందరబాబు, బి.పవన్, జిల్లానాయకులు బి.పూర్ణిమరాజు, టి.తులసి, కర్రి రామకృష్ణ, కె. బేబిరాణి , మాణిక్యాంబ, వెంకటలక్ష్మి, అన్నమని, గంటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సాహంగా పతాక ఆవిష్కరణ**

సిఐటియు తూర్పుగోదావరి జిల్లా 12 మహాసభలు సోమవారం ఉదయం ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. తొలుత జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు అరుణ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రతిని ధులు అభివాదం చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఈ మహాసభలో హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మహాసభలకు ప్రతినిధులుగా హాజరైన ఎస్ సోమేశ్వరరావు, బి పూర్ణిమరాజు, వి రాంబాబు గీతాలాపన చేశారు. వందనాలివే నీకు ఎర్రజెండా ఎగరాలి నీవెపుడు మా కలలు పండాలి అంటూ ఆలపించిన గీతం కార్యకర్తలను ఆలోచింపచేసింది.

**అమర వీరులకు నివాళులు**

మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై పలువురు అమర వీరులకు ప్రతినిధులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సిఐటియు ఉద్యమ విస్తరణలో కీలక భూమిక పోషించిన సీనియర్ నాయకులు ఆర్. సత్యనారాయణ (ఆర్ఎస్) చిత్ర ప టానకి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సిఐటి యు పశ్చిమ గోదావరి జిల్లా పూర్వ కార్యదర్శి చింతకాయల బాబురావు చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర అధ ?యక్షులు ఎ.వి నాగేశ్వరావు పూలమాలు వేసి నివాళుర్పించారు. సిఐటియు నాయకులు పూనెం సత్యనారాయ ణ, మాజీ ఎంఎల్సీ, యుటిఎఫ్ షేక్సాబ్జి, సిఐటియు తూర్పుగోదావరి జిల్లా పూర్వ కార్యదర్శి బి. రాజులోవ చిత్ర పటాలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. అరుణ్, ఎస్ఎస్ మూర్తి పూలమాలలు వేసి నివాళుర్పిం చారు. రాజులోవ చిత్రపటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి బి. పవన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో భాగంగా సిపిఎం పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కేరళ మాజీ ముఖ్య మంత్రి బుద్ధదేవ్ బట్టాచార్య తదితర నాయకులకు ప్రతినిధులు మౌనం పాటించి నివాళులర్పించింది. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అరుణకుమారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. అరుణ్, ఎస్ఎస్.మూర్తి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జె.రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సుందరబాబు, బి.పవన్, జిల్లానాయకులు బి.పూర్ణిమరాజు, టి.తులసి, కర్రి.రామకృష్ణ, కె.బేబిరాణి , మాణిక్యాంబ, వెంకటలక్ష్మి, అన్నమని, గంటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరంలో వై-జంక్షన్ లో ఆటోస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రారంభిం చారు. వీరాంజనేయ ఆటో యూనియన్ నాయకులు రాజాకి ఘన స్వాగతం పలికారు. వేసవిలో ప్రజల దహార్తిని తీర్చడం కోసం కూలింగ్ ప్యూరిఫై వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినం దనీయమన్నారు. చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా తొలిరోజు రాజా చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు.పెట్రోల్ బంక్ యజమాని నాళం నరసింహారావు, వీరాంజనేయ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఆటో యూనియన్ అధ్య క్షులు యు.ఉమామ హేశ్వ రరావు, కార్యదర్శి గవర కోటేశ్వరరావు, ఉపాధ్య క్షుడు యు. శ్రీను, ఇతర యూనియన్ సభ్యులు ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్క్ ఆధ్వర్యంలో జండాల పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని జరిగే ఐక్యతరాలని జయప్రదం చేయాలని అంబేద్కర్ సేవా కేంద్రం చైర్మన్ జి రాంబాబు కోరారు. ఈ మేరకు లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహాల వద్ద అలంకరించేందుకు అంబేద్కర్ జెండాలను తోరణాలను కండువాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు రాజమండ్రి నగరం చుట్టుపక్కల గ్రామాలలోని యువజన సంఘాలకు 5000 జెండాలు పంపిణీకి చేశామన్నారు. కావలసినవారు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో సంప్రదించాలని రాంబాబు తెలిపారు. మంగళవారం ఉదయం విగ్రహాల వద్ద నివాళులర్పించి మధ్యాహ్న క్వారీ జంక్షన్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే ఐక్యతా ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, వెంకటరమణ, సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే బిజెపి ధ్యేయం

### కులమతాలకు అతీతంగా జయంతి వేడుకలు జరపాలి : స్వామి సూర్య కిరణ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ శిల్పి, నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కుని బిజెపి జిల్లా సెక్రెటరీ స్వామి సూర్య కిరణ్ జిల్లా ప్రజలకు,పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకలు కేవలం ఉత్సవాలుగా కాకుండా, ఆయన ఆశయాలను పునరంకితం చేసుకునే సందర్భం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్వామి సూర్య కిరణ్ మాట్లాడుతూ,విశ్వ మానవుడు అంబేద్కర్ బాబాసాహెబ్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు, ఆయన ప్రపంచం గర్వించదగ్గ మేధావి. కులమత భేదాలు లేని సమాజాన్ని ఆయన కలగన్నారని, ఆ స్వప్నాన్ని సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి దగ్గరలోని అంబేద్కర్ విగ్రహాలకు లేదా చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించాలని కోరారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి అణచివేతకు గురైన వర్గాలకు, మహిళలకు చట్టసభల్లో మరియు సమాజంలో గౌరవం దక్కిందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనని ఆయన స్పష్టం చేశారు. విద్యతోనే సాధికారత చదువుకో, సమీకరించుకో, పోరాడు" అనే అంబేద్కర్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని సూచించారు.బిజెపి నిబద్ధత అంబేద్కర్ కలలు కన్న అంత్యోదయ (చివరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా ఫలాలు అందడం) లక్ష్యం కోసం ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని, పంచతీర్థాల అభివృద్ధి ద్వారా బిజెపి ప్రభుత్వం బాబాసాహెబ్‌కు తగిన గౌరవం ఇచ్చిందని పేర్కొన్నారు.ఈ జయంతి వేడుకల్లో యువత, మేధావులు, దళిత, వెనుకబడిన మరియు అగ్రవర్ణాల వారు అనే తేడా లేకుండా అందరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కామాక్షి ఏకామ్రేశ్వర ఆలయ 11వ వార్షికోత్సవం

### స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలోని టౌన్ హాల్ సమీపంలో గల శ్రీ కామాక్షి ఏకామ్రేశ్వర సమేత శ్రీ గోవిందమ్మ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో 11వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు బంటుమిల్లి చంద్రశేఖర శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తామరపల్లి భాస్కరరావు, త్రిపురారి మాణిక్యాలరావు, పొన్నాడ ప్రభాకరరావు, గోడి సుబ్రహ్మణ్యం, పట్నాల శ్రీనివాస్, కోటిపల్లి రాంబాబు, వీరమల్లు శ్రీనివాస్, వేముల శ్రీరామమూర్తి, తాలాభక్తుల ప్రభాకరరావు, ఏలూరు సుబ్బారావు, గానుగుల బుజ్జి, పుల్లేటికుర్తి ఆనందం, కింతాడ కోటేశ్వరావు, తిరుమల ఫ్యాన్సీ రాజు, కోటిపల్లి కృష్ణ, చెల్లూరి కుమారస్వామి, కిల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దూలం వారి రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కూనవరం గ్రామంలో దూలం వారి ఆహ్వానం మేరకు రిసెప్షన్ వేడుకలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెం కటలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద స్వచ్ఛ భారత్




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతిని పురస్కరిం చుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మండలాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ సూచనల మేరకు మండపేట 7వ వార్డులోని అంబేద్కర్ స్మారక భవనం వద్ద సోమవారం కార్యక్రమం నిర్వహించారు.బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద స్వచ్ఛ భారత్ చేపట్టారు. అనంతరం విగ్రహాలకు పాలాభిషేకం చేసి మంచినీటితో శుభ్రం చేశారు. నాయకులు, కార్యకర్తలు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు యల్లాన శకుంతల, బిజెపి సీనియర్ నాయకులు గొడవర్తి రామచంద్రరావు, మద్దుల సుబ్బారావు, మల్లువలస రాజశేఖర్, కూటమి నాయకులు 7వ వార్డు టీడీపీ ఇంచార్జ్ చాపల వీరబాబు, పెందుర్తి కిషోర్, ఉండ్రాజవరపు ప్రతాప్, గాలంకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం- పెద్దల బాధ్యత : ఎంపీపీ దొమ్మేటి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పిల్లలకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అంబాజీపేట మండల పరిషత్ అధ్యక్షులు దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. మాచవరం పంచాయతీ కార్యాలయంలో సోమవారం 8వ పోషన్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యంగా పోషణ పక్వాడ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు విధిగా హాజరై అన్ని విషయాలు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ పి.గన్నవరం ప్రాజెక్ట్ సిడిపిఓ వై.విజయశ్రీ మాట్లాడుతూ పిల్లల్లో మొబైల్ ఫోన్స్ వాడకం పూర్తిగా నివారించాలన్నారు. పంచదారను వాడకాన్ని నివారించి దాని స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. వైద్యాధికారి కే.నాగశ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు లేస్ ప్యాకెట్లు తినిపించి వారి ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడుతున్నారని వివరించారు. పౌష్టికాహారం ఇంట్లోనే తయారుచేసి పిల్లలకు తినిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.మమత, కార్యదర్శి కంకిపాటి వీర వెంకట సత్యనారాయణ, విఆర్వోలు రమణ, రమేష్ హెల్త్ అసిస్టెంట్ ఏవి ప్రసాద్ బాబు, ఏఎన్ఎం అల్లాడ హైమావతి, సూపర్వైజర్ వివిఎస్వి మహాలక్ష్మి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల తో పాటు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తాగునీటి సమస్యపై ఫిర్యాదు వస్తే

# అధికారులపై కఠిన చర్యలు

**ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**

**పన్నుల వసూలు పూర్తి కావాలి..**

**గ్రామాల్లో మౌలిక వసతులపై ఎమ్మెల్యే ఆనందరావు కీలక ఆదేశాలు**

**అనధికార లేఅవుట్లపై ఎమ్మెల్యే ఆనందరావు సీరియస్..**

**నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన నోటీసులు తప్పవు**




**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అమలాపురం నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు స్పష్టం చేశారు. సోమవారం అమలాపురం పంచాయతీరాజ్ అతిథి గృహంలో పంచాయతీరాజ్ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, గ్రామీణ జల సరఫరా శాఖ అధికారులతో ఎమ్మెల్యే ఆనందరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతంలో అధికారులు ప్రతి వారం వచ్చి పరిపాలనపై నివేదికలు ఇచ్చేవారని, ప్రస్తుతం నెలకోసారి కూడా కనిపించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తుంటే, ఉద్యోగులు కూడా అదే స్థాయిలో బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఆనందరావు ఆదేశించారు. జూన్ 15 వరకు కాలువలు మూసివేసే అవకాశం ఉన్నందున చెరువులను ముందుగానే నీటితో నింపే చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల కోసం 15 రోజుల్లోగా ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యపై తనకు ఒక్క ఫోన్ కాల్ వచ్చినా సంబంధిత కార్యదర్శే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నియోజకవర్గంలోని పేరూరు, కామనగరువు, భట్నవిల్లి, బండారులంక వంటి గ్రామాల్లో ఉన్న అనధికార లేఅవుట్లపై ఎమ్మెల్యే ఆనందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గతంలో అనుమతులు ఇచ్చిన కార్యదర్శుల వివరాలు సేకరించి వారికి చట్టపరమైన నోటీసులు పంపిస్తామని తెలిపారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం నిధులు తిరిగి పంచాయతీలకే అందుతాయని, మండల అభివృద్ధి అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తాగునీటితో పాటు పారిశుధ్యం, విద్యుత్ సమస్యలపై కూడా అధికారులు అలసత్వం వహించకూడదని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. దోమల నివారణకు బ్లీచింగ్, పొగమంచు పిచికారీ చర్యలు చేపట్టాలని, విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వీధి దీపాలు, వంగిపోయిన విద్యుత్ స్తంభాల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పని దినాల లక్ష్యాన్ని ఈ వేసవిలోనే పూర్తి చేయాలని, అలాగే సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఆనందరావు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు అధికారుల ప్రస్తుత పనితీరుపైనే ఆధారపడి ఉంటాయని, అందరూ బాధ్యతగా పనిచేయాలని హెచ్చరించారు. ఇంకా 15 రోజుల తర్వాత మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి పన్నుల వసూళ్లు, తాగునీటి సమస్యలపై పూర్తి నివేదికలతో హాజరుకావాలని ఎమ్మెల్యే ఆనందరావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, అమలాపురం మండల టీడీపీ అధ్యక్షుడు చొల్లంగి సాయిబాబు, ఉప్పలగుప్తం మండల టీడీపీ అధ్యక్షుడు అరిగేలా నానాజీ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### యనమల రామకృష్ణుడిని పరామర్శించిన

## మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సానా సతీష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. ఇటీవల గుండె సంబంధిత చికిత్సలో భాగంగా స్టంట్ వేయించుకున్న యనమల వారు ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, కాకినాడ ఎంపీ సానా సతీష్ కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దరూ యనమల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పారు. యనమల రామకృష్ణుడు త్వరగా, సంపూర్ణంగా కోలుకుని మళ్ళీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు.

**అభివృద్ధిపై చర్చ:** ఈ పరామర్శ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై నేతల మధ్య చర్చ జరిగింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పేర్కొన్నారు. సీనియర్ నేతను పరామర్శించడంలో మంత్రులు చూపిన చొరవ, పార్టీలో ఉన్న గౌరవ మర్యాదలను, ఐక్యతను చాటిచెబుతోందని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు.

## కాల జ్ఞానునుడు అంబేద్కర్

### సినీనటుడు ఆర్.నారాయణ మూర్తి



**మలికిపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కాలజ్ఞానునుడు అని సినీ నటుడు ఆర్. నారాయణ మూర్తి పేర్కొన్నారు. మలికిపురం ఏ.ఎఫ్.డి.టి కళాశాల మైదానంలో నియోజకవర్గ ఎస్.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలు,స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు, ఆయన 70 ఏళ్ల క్రితమే గుర్తించి వారికి రక్షణ చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. ఆయన ఆశయాలను ఆచరించడంలో శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు.అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ప్రచురణకు పార్లమెంట్ లో ప్రస్తావిస్తానని అన్నారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ ప్రాంతాల్లో మౌలికవసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్సీ ప్రాంతాల్లో సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్య వక్త వికేపీ రాష్ట్ర అధ్యక్షుడు విద్యా సాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్ర, సమాజంలో నిమ్న జాతుల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు. ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు పొలమూరి ద్యాంబాబు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తించదు అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పై న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మానేపల్లీ అయ్యాజీ వేమ, పాముల రాజేశ్వరీ దేవీ, టీడీపీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, ఎస్సీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాపాక మహేష్ ,జయంతోత్సవ కన్వీనర్ గెడ్డం సింహా,బత్తుల మురళీ కృష్ణ, దేవ రాజేంద్ర ప్రసాద్, గేదెల వరలక్ష్మి, తెన్నేటి కిషోర్, తాడి సహదేవ్, మట్టా సురేష్, కొల్లాబత్తుల సతీష్ గెడ్డం తులసీ భాస్కర్, సరెళ్ళ విజయ ప్రసాద్, గెడ్డం ఫిలిప్ రాజు, గొల్లందల చిట్టిబాబు, బత్తుల లక్ష్మణ రావు, గెడ్డం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కుండలేశ్వరంలో పుష్కర పనులకు శంకుస్థాపన

### ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి
### యాత్రికులకు వసతి భవనం ఏర్పాటు



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులకు మెరుగైన వసతి, దర్శన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయాల అభివృద్ధి చేపడు తున్నట్లు ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండల పరిధిలో దక్షిణ కాశీగా పేరు పొందిన కుండలేశ్వరం పుణ్యక్షేత్రంలో నిర్మించనున్న వసతి భవనం భక్తులకు విశేష ప్రయోజనం కలిగిస్తుందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. అలాగే కోనసీమ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు, కుండలేశ్వరంలో అన్నదాన భవన నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు, ఆలయాల పునరుద్ధరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక వాతావరణం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ముందుగా కుండలేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ కొర్లపాటి సత్య వెంకట దుర్గా ప్రధాన అర్చకులు నాగ మల్లేశ్వర రావు, కామేశ్వర రావు ఆధ్వర్యంలో మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఆర్ జేసీ త్రినాధ రావు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఓగూరి బాగ్యశ్రీ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయి, మురమళ్ళ వీరేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు త్సవటపల్లి నాగేంద్ర రావు(నాగు), ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, నాయకులు నడింపల్లి సుబ్బరాజు, త్సవటపల్లి శ్రీనివాస్, గిడ్డి రత్నశ్రీ, విత్తనాల బుజ్జి, గోకరకొండ సత్యనారాయణ, పిఎస్విన్ రాజు, చెల్లి సురేష్, రంభాల రమేష్, మోకా బాల ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ గొల్ల కోటి వెంకటరెడ్డి, డైరెక్టర్ మట్ట సూరిబాబు, బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంథి నానాజీ, కాంద్రేకుల సత్య ప్రసాద్, వంగా దుర్గా బాబు, గంగుమల్ల వీరభద్ర రావు, ఎంపిడిఓ బి. రాజేశ్వరరావు, తహసిల్దార్ రవి కిరణ్, కుండలేశ్వరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, సూర్యనారాయణ రాజు, కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారిణి సంఘమిత్ర, వివిధ గ్రామాల కూటమి నాయకులు, ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య విద్యా నికేతన్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుక



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థులకు జ్ఞాన సంపద మరింత సాధ్యమని ఆలమూరు శ్రీ బొబ్బ జయశ్రీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కండిబోయిన ఉమ, పలువురు వక్తలు అన్నారు. ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్య విద్యా నికేతన్‌లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుక పాఠశాల ముఖ్య సలహాదారు జిజె పుత్ర కుమార్, కరస్పాండెంట్ జి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కే.ఉమ హాజరై యూకేజీ, క్లాస్-5 పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యలో మార్పు ఆధునిక బోధనా పద్ధతులు, జ్ఞానం ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రమోద్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల కట్టుబాటును వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమలతో అందరిని అలరించారు.

### రామచంద్రపురం ఎస్‌కెపిజిఎన్ కాలేజీలో

## ఘనంగా పూలే, అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక శ్రీ కృత్తికంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు కె.రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం మరియు విద్యా విస్తరణ కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహానుభావులు పూలే మరియు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం అంబేద్కర్ పడిన తపన, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం జరిగిన సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేస్తూ, మహిళా సంక్షేమంలో అదొక నూతన అధ్యాయమని వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోడ్రన్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో మార్పు అనేది కేవలం విద్య ద్వారానే సాధ్యమవుతుందని ఈ మహనీయులు నిరూపించారన్నారు. ప్రతి విద్యార్థి వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సోదరభావం, సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారు చూపిన మార్గంలో నడవడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

### అక్రిడిటేషన్ జాబితా

## గోప్యం ఎందుకు?

**డీపీఆర్వోపై తీవ్ర ఆరోపణలు**

**మొదటి విడత అక్రిడిటేషన్ కార్డుల జాబితా బహిర్గతం చేయాలి**

**డీపీఆర్వోపై అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కలెక్టర్‌కు ఫిర్యాదు**

**డీపీఆర్వోపై వెల్లువెత్తుతున్న ఆరోపణలపై విచారణ చేయాలని విజ్ఞప్తి**

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ అండ్ పీఆర్ శాఖ జిల్లా అధికారి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు కూడా అక్రిడిటేషన్ల మొదటి దశలో మంజూరైన జాబితాను ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కె. సుధీర్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, కేవలం కొంతమంది తన అనుకూల వర్గాన్ని ఏర్పాటు చేసుకుని పక్షపాత ధోరణిలో సంబంధిత అధికారి వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా డీఎంఏసీ వాట్సాప్ గ్రూప్‌లో కూడా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ద్వారా అక్రిడిటేషన్ల జారీ చేసిన విషయంలో కూడా కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, కమిటీలో లేని వారిని పిలిచి కలెక్టర్ ద్వారా అందజేశారని, ఇది కొంతమంది అక్రిడిటేషన్ సభ్యులను అవమానపరచడమేనని అన్నారు. విధి నిర్వహణలో కూడా తీవ్ర నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తూ అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. ఇప్పటివరకు అక్రిడిటేషన్ల మొదటి విడతగా జారీ చేసిన జాబితాను కనీసం కమిటీ సభ్యులకు కూడా ఇవ్వకపోవడం వెనుక అనర్హులకు అక్రిడిటేషన్లు ఇవ్వడమే ప్రధాన కారణమని, దీనిని ప్రశ్నిస్తారనే భయంతోనే జాబితాను గ్రూప్‌లో పెట్టలేదని తెలిపారు. ఇందులో సంబంధిత అధికారిపై ఆర్థిక పరమైన ఆరోపణలు కూడా ఉన్నాయని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకపోవడంతో పాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా డీపీఆర్వోపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సుధీర్ కోరారు. ఇంతకు ముందు సోమవారం పీజీఆర్ఎస్‌లో సంబంధిత డీపీఆర్వోపై ఫిర్యాదు చేసినప్పటికీ, ఆ ఫిర్యాదుకు సంబంధించిన రశీదు ఇవ్వకుండా అడ్డుకున్నారని సుధీర్ తెలిపారు. దీనిపై డీఆర్వో స్పందిస్తూ, గత ఫిర్యాదు, తాజా ఫిర్యాదును జిల్లా కలెక్టర్ దృష్టికి పంపించినట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు సత్కారం



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలం పరిధిలో బడుగువానిలంక గ్రామంలో చేపట్టే అయ్యప్ప స్వామి కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందించే అయ్యప్ప స్వామి భక్తులు అన్నందేవుల సూర్యనారాయణ,వీరా గంగరాజు లను సోమవారం ఘనంగా సత్కరించారు. విసు మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు పడాల వెంకటేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో వీరిని శాలువాలు,మెమంటోలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా ఇటీవల బడుగువానిలంకలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఆరాట్టు కార్యక్రమానికి ఈ భక్తులు అందించిన సహాయ సహకారాలు మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో దూలం తేజ స్వామి, యెరుబండి మధు,సింగవరపు సూరిబాబు, పడాల గోపాలకృష్ణ, మామాజి స్వామి, సూరపురెడ్డి సాయి, జొన్నల సురేష్ తదితరులు ఉన్నారు.

## దాతృత్వంలో జేబీ సైన్యం ముందడుగు

### అమలాపురంలో చలివేంద్రం ప్రారంభం




**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

పట్టణంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న జేబీ సైన్యం, ప్రస్తుత తీవ్రమైన వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పట్టణంలోని అత్యంత రద్దీ ప్రదేశమైన సుబ్బారాయుడు చెరువు వద్ద ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కేవలం తాగునీటిని మాత్రమే కాకుండా, బాటసారులకు ఉపశమనం కలిగించేలా మజ్జిగను కూడా పంపిణీ చేస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలకు, ముఖ్యంగా ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి సహాయకులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయుక్తంగా మారింది. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న ఈ సమయంలో బాటసారుల దాహార్తిని తీర్చే ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. జేబీ సైన్యం సభ్యులు సమాజానికి అందిస్తున్న ఈ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జవ్వాది బాబు, తులా రాంబాబు, రెడ్డి రాజు, తూము సాయి, రంకిరెడ్డి సూరి, మట్టపర్తి బాలు, అమీర్, నమ్మిన దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

## నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమం



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఎంపీడీఓ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వీక్షించడం జరిగింది. విజ్ఞాన్ భవన్ కేంద్రంగా న్యూఢిల్లీలో గౌరవ ప్రధానమంత్రి వర్యులచే ప్రారంభించిన కార్యక్రమంలో మహిళా సాధికారతే ధ్యేయంగా, మహిళాభ్యున్నతికి పెద్ద పీట వేస్తూ, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు & అత్యధిక ప్రాతినిధ్యం కల్పించే దిశగా సరికొత్త చరిత్రకు నాందిగా నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో శ్రీయుత ప్రధానమంత్రి వర్యులు కొనియాడారు.ప్రసార వీక్షణలో మండల పరిషత్ పరిపాలనాధికారి సంఘమిత్ర, సీనియర్ సహాయకులు ఆనందజ్యోతి, స్వర్ణ గ్రామ సచివాలయం సిబ్బంది(3 టైర్) శిరీష, దుర్గ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామ సచివాలయాల్లోను, ప్రభుత్వ కార్యాలయాల్లోను

## అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలి



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవ వేడుకలను అన్ని గ్రామపంచాయతీలోనూ, స్వర్ణ గ్రామ సచివాలయాల్లోను & అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను ఘనంగా నిర్వహించాలని ఎంపీడీఓ బి.రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ ఆయా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీల్లో స్టాట్యూటరీ గ్రామ సభలు విధిగా నిర్వహించాలని ఆదేశించారు.

### సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై

## ఫిర్యాదు చేసిన పిఎస్ నాయుడు



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** గత కొంతకాలంగా కాట్రేనికోన మండలంలో పలువురు విలేకరులు పేరు చెప్పి కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు ఉద్యోగుల వద్ద డబ్బులు దోచేస్తున్న ఒక అవినీతి తిమింగలం చేస్తున్న అరాచకాలను నేను ప్రతిసారి వాట్సాప్ గ్రూప్ ద్వారా బహిర్గత పరిచిన సంగతి మీకు తెలిసిందే. దీంతో అతనిపై కేసులు నమోదు కావడం, కొన్నిచోట్ల తీసుకున్న డబ్బులు తిరిగి చేయడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రెస్ క్లబ్ ఏర్పడిన తర్వాత అతగాడు ఎక్కడికి వెళ్లినా అందరూ ఛీ కొడుతున్నారు. దీంతో తన అవినీతి పెంట ఏరుకోవటానికి తంటాలు ఏర్పడడంతో నాపై తన సోషల్ మీడియా ద్వారా తప్పుడు ఆరోపణలు చేయడం జరిగింది. వెంటనే డిలీట్ చేయడం జరిగింది. మరలా వేరే వారి ద్వారా వేరే గ్రూపుల్లో షేర్ చేస్తున్న సంగతి మిత్రుల ద్వారా నాకు తెలిసింది. ఈ విషయమై కాట్రేనికోన ఎస్సై అవినాష్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ
జిల్లా ఎడిషన్

మంగళవారం, 14 ఏప్రిల్ 2026
www.viswamvoice.com





## శంఖవరానికి ఆశీల ఆదాయం

# రూ.3,60,000 కొర్రీ...!

**2025-2026 లో ఆశీల పాట నిర్వహించని వైనం - అనధికార వ్యక్తుల అనధికార వసూళ్లు**
**వసూళ్లు చేసేది ఉప సర్పంచ్ అనుచరులే - 2026-2027 ఆర్థిక ఏడాదికీ వేలం నిల్**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని అన్నవరం, కత్తిపూడి తోపాటు మేజర్ పంచాయతీ శంఖవరంనకు 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆశీల వేలంపాట ఆదాయం రమారమీ రూ. 3,60,000 వరకూ (కొర్రీ) గండి పడింది. ఆంధ్రప్రదేశ్‌లోని 13,324 పంచాయతీలు ఉండగా వాటిలో ఒక్క శంఖవరం పంచాయతీకి మినహా మిగతా అన్ని పంచాయతీలకూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్, కబేళా, వీధిగుత్త ఆశీల (మార్కెట్ ఫీజు) వసూలు హక్కుల కోసం బహిరంగ వేలం పాటలను నిర్వహించారు. శంఖవరం మండలంలోని మూడు మేజర్ పంచాయతీల్లోని అన్నవరం రత్నగిరి శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం వల్ల, కత్తిపూడి మేజర్ పంచాయతీ పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతూ ఉన్నందున, ఇక మండల కేంద్రం శంఖవరం పంచాయతీలో అత్యధిక జనాభా దృష్ట్యా వేలం పాట ద్వారా అధిక మొత్తంలో పంచాయతీకి ఆదాయం ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. పంచాయతీల ఆదాయాన్ని పెంచడానికి తద్వారా ఎక్కువ గ్రామాభివృద్ధిని చేపట్టడానికి ఆశీల వేలం పాటలను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఏకగ్రీవంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సదరు తెగ బలిసిన మోతుబరుల శంఖవరం గ్రామ పంచాయతీ పాలకవర్గం మాత్రం ప్రభుత్వ ఆశయానికి విరుద్ధంగా ఆశీల వేలం పాటను నిర్వహించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఇంకో చిత్రాతి విచిత్రం ఏమిటంటే... ఏప్రిల్ 13 తారీఖు దాటిపోతున్నా 2026-2027 ఆర్థిక సంవత్సరానికి కూడా ఇంకా ఆశీల వేలం పాటలను నిర్వహించ లేదు. దీనికి అసలు సిసలు కారణం సదరు పన్నులను చెల్లిస్తూ పంచాయతీని పెంచి పోషిస్తున్న ప్రజలకు మాత్రం అస్సలు తెలియదు. ఈ పంచాయతీ లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక...!?

**నెలకు రూ.30 వేలు చొప్పున ఆర్థిక నష్టం...**

గతంలో 1 ఏప్రిల్ 2019 - 31 మార్చి 2020 కాలానికి మార్చి,



ఏప్రిల్ నెలలను మినహాయించి మిగతా పది నెలల కాలానికి మే 29 న పెద్దాపురం డివిజనల్ పంచాయతీ అధికారి నరసారావు నిర్ణయించిన గరిష్ఠ ధర రూ.1,05,000 లకు పైన రూ.1,10,000 లకు పడాల రాంబాబుకు పాటను ఖరారు చేసారు. ఆ లెక్కన చూస్తే... ప్రస్తుతం పెరిగిన ధరలను బట్టి చూస్తే లెక్కిస్తే... సంత మార్కెట్లోని పంచాయతీ దుకాణాల సముదాయంలోని 22 దుకాణాల బయానాలు (ముందస్తు ధరావత్తు రుసుములు), నెలవారీ అద్దెలను మినహాయించి కేవలం ఆశీల ఆదాయం రోజుకు సుమారు 1,000 వరకూ ఉంటుంది. ఈ లెక్కన నెలకు రూ.30,000లు, సంవత్సరానికి రూ. 3,60,000లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఐతే ఈ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆశీల వేలం పాటలను నిర్వహించక పోవడం వలన రూ. 3,60,000ల ఆదాయానికి గండి పడింది. వేలం పాటలను నిర్వహించక పోయినప్పటికీ వాస్తవానికి అనధికార వ్యక్తుల అనధికారికంగా ఆశీల పన్నులను రోజూ వసూలు చేసుకుంటున్నారు. వీరెవరు... ఏంటని ఆరా తీస్తే... తీరా వారు మాజీ ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్ అనుచరులేనని తేలింది. అయితే ఈ అనధికార వసూళ్లలో ఉపసర్పంచ్ ప్రమేయం ఎంత వరకూ ఉందో తెలియ రాలేదు. వివరణ కోరేందుకు సర్పంచ్ కోసం ప్రయత్నించగా ... ఆయన మామ అనారోగ్యం దృష్ట్యా వేరే ప్రాంతం ఆస్పత్రిలో మామకు సహాయకుడిగా ఉన్నందున స్థానికంగా అందుబాటులో లేరు.

**2020 ఏప్రిల్, మే నెలల్లో రూ.30,000లకు గండి...**

1 ఏప్రిల్ 2019 - 31 మార్చి 2020 ఆర్థిక సంవత్సరానికి మార్చి 2019 లో ఆశీల వేలం పాట నిర్వహించాల్సి ఉండగా అప్పట్లో రాష్ట్రంలో ఎక్కడా ఆటంకం కాకపోయినప్పటికీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నదనే సాకుతో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క శంఖవరం మేజర్ పంచాయతీలోనే ఆశీల వేలం పాటను నిర్వహించ లేదు. ఏప్రిల్, మే నెలలను ఉపేక్షించి జూన్ నుంచి ఎన్నికల ఫలితాల అనంతరం 1 జూన్ 2019 - 31 మార్చి 2020 వరకూ 10 నెలల కాలానికి మే 29 న రెండు నెలల ఆలస్యంగా ఆశీల వేలం పాటలను నిర్వహించారు. ఫలితంగా నష్టపోయిన ఏప్రిల్, మే మాసాలకు సంబంధించి రోజుకు రూ.500 చొప్పున ఒక్కో నెలకు రూ.15,000 చొప్పున రెండు నెలలకు కలిపి రూ.30,000 మేరకు పంచాయతీ ఆదాయానికి గండి పడింది. ఈ విషయాన్ని "మనం" తెలుగు జాతీయ దినపత్రిక ప్రముఖంగా వెలుగులోకి తేవడంతోనే మే 29 న వేలం పాటలను నిర్వహించడం అప్పట్లో ఓ విశేషం అయ్యింది.

**2025-2027లో వేలం నిర్వహిలేదు... కార్యదర్శి**

2025-2026 ఆర్థిక సంవత్సరంలో శంఖవరం పంచాయతీ మార్కెట్ ఆశీల వేలం పాటలను నిర్వహిలేదని కార్యదర్శి కూసిరెడ్డి అప్పలరాజు "విశ్వం వాయిస్" విలేకరి జక్కల నాగసత్యనారాయణకు ఒక ప్రశ్నకు బదులుగా 13 తేదీ సోమవారం సాయంత్రం 5.01 గంటలకు చరవాణి ద్వారా వివరణ ఇచ్చారు. అంతే కాదు..., 2026-2027 ఆర్థిక ఏడాదికి కూడా ఇంకా వేలం పాటలను నిర్వహిలేదని, పంచాయతీ ప్రత్యేక అధికారి నియామకం, విధుల్లో చేరాక నిర్వహిస్తాం అన్నారు.

### శంఖవరం మార్కెట్

## అశీల వేలం పాటలను నిర్వహించండి...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పంచాయతీ వార్షిక మార్కెట్ ఆశీల వేలం పాటలను భేషరతుగా నిర్వహించాలని కోరుతూ మండల ప్రజా పరిషత్తు అధికారులకు సాక్షాత్తూ ప్రజలే ఫిర్యాదు చేసుకున్న వైనమిది. ఈ అరుదైన ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం మేజర్ పంచాయతీలో సోమవారం ఉదయం జరిగింది. ఈ మేరకు శంఖవరం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో అందుబాటులో లేనందున డిప్యూటీ ఎంపీడీవో వై.నాగలక్ష్మి, కోసూరి పుష్పిమీకీర్తిలకు వేర్వేరుగా వేర్వేరు వినతి పత్రాలను సామాజిక సేవా కర్త మేకల కృష్ణ, పూర్వపు ఆసీల వేలం పాటదారు బొమ్మిడి సూర్యారావు, బొమ్మిడి చిట్టిబాబు, రేలంగి వీర వెంకట సత్యనారాయణ (దొంగబాబు), పర్వత రామకృష్ణ తదితరులు అందించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి వేలం పాటలను నిర్వహించి కొత్త పాటదారునికి ఆశీల పన్నులను వసూలు చేసుకునే హక్కును కల్పించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 1 తేదీ నుంచి ఆశీల రుసుములను వసూలు చేసుకునే అవకాశం కల్పించాల్సి ఉండగా, ఏప్రిల్ 13 తేదీ వరకూ కూడా ఇంకా సదరు శంఖవరం పంచాయతీ మార్కెట్ ఆశీల వేలం పాటలను నిర్వహిలేదని, ఆ మేరకు ఆశీల సొమ్ములను పంచాయతీ బ్యాంక్ ఖాతాలో కూడా జమచేయ లేదని వారు వెల్లడించారు. పంచాయతీ నిర్లక్ష్యం, రాజకీయ, వ్యక్తిగత స్వప్రయోజనాలను ఆశించి మార్కెట్ ఆశీల వేలం పాటలను సకాలంలో ఖారరు చేయక పోవడం వల్లన కొంత మంది వ్యక్తులు తమ సొంతానికి అనధికారికంగా ఆక్రమంగా ఆశీల రుసుములను వసూలు చేసుకుంటూ లబ్ధి పొందుతున్నారని ఫిర్యాదు చేశారు.

## నాయకత్వానికి నిదర్శనం తిక్కిరెడ్డి నేతాజీ

### ఘనంగా నేతాజీ జన్మదిన వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అమలాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తిక్కారెడ్డి నేతాజీ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నేతాజీపై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అమలాపురం శాసనసభ్యుడు అయితాబత్తుల ఆనందరావు హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం ప్రారంభంలో తిక్కారెడ్డి నేతాజీకి పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేతాజీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిక్కారెడ్డి నేతాజీ రాజకీయ ప్రస్థానం, పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, పట్టణ స్థాయిలో పార్టీ బలోపేతానికి చేసిన కృషి గురించి ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రజలకు చేరువగా ఉండే నాయకుడిగా నేతాజీ గుర్తింపు పొందారని, కష్టకాలాల్లో కూడా పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ విశ్వాసాన్ని నిలబెట్టుకున్నారని కొనియాడారు. పార్టీ అభివృద్ధి కోసం నేతాజీ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలు కేవలం శుభాకాంక్షల కార్యక్రమంగా మాత్రమే కాకుండా, పార్టీ ఐక్యతను ప్రతిబింబించే వేదికగా మారాయి. కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నేతాజీకి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, చివర్లో నాయకులు పరస్పరం అభినందనలు పంచుకుంటూ ముగించారు.

## తిరుపతిలో కార్మిక సత్తా చూపిద్దాం..

**నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసుకుందాం - మేడే ఉత్సవాలను విజయవంతం చేయండి**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 26 27 28 తేదీలలో తిరుపతి లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అలాగే 26 న జరిగే భారీ కార్మిక ప్రదర్శనకు పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని కార్మికుల సత్తా మోదీకి తెలపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక జట్ల సంఘం కార్యాలయం లో మేస్త్రీల సమావేశం యూనియన్ అధ్యక్షుడు కె రాంబాబు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల ఏఐటీయూసీ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన కె రాంబాబు ను మధు తో పాటు జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరావు వి కొండలరావు సప్పా రమణ లు సత్కరించారు. ముందుగా మధు మాట్లాడుతూ మేడే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పార్టీ, ట్రేడ్ యూనియన్ శ్రేణులు వాడ వాడ లా ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఇళ్ళ పట్టాలు ఇచ్చి స్థలాలు అప్పగించడానికి మీనమేషాలు లెక్కపెట్టడంలో పాలకుల ఆంతర్యం ఏమిటి..అని ప్రశ్నించారు పాలకులు ఇళ్ళ పట్టాలు పొందిన ప్రజలకు ఆ స్థలాలను అప్పగించకపోతే లబ్ధిదారులకి అండగా నిలబడి భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) ఆధ్వర్యంలో ఆ స్థలాలను లబ్ధిదారులకి అప్పగిస్తాం. అని మధు అన్నారు.ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన చంద్రబాబు 22 నెలలు కావస్తున్న స్థలాలు అప్పగించకపోవడం వలన ఆ స్థలాల పై రియలెస్టేట్ మాఫియా కన్ను పడుతుంద ని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" అనేది కేవలం ఒక నినాదం కాదు, అది కోట్లాది మంది తెలుగు ప్రజల భావోద్వేగం. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన ఈ కర్మాగారం నేడు ప్రైవేటీకరణ ముంగిట నిలబడటం శోచనీయం. ఒకవైపు సొంత ప్రభుత్వ రంగ సంస్థను నష్టాల సాకుతో అమ్మేయాలని చూడటం, మరోవైపు ప్రైవేటు సంస్థలకు రెడ్ కార్పెట్ పరచడం ప్రభుత్వాల ద్వంద్వ నీతికి అద్దం పడుతోంది.అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరావు మాట్లాడుతూ రాయితీల వర్షం - ప్రైవేటులి వ్యామోహం అనకాపల్లిలో పునాది రాయి వేసిన మిట్టల్ స్టీల్స్ వంటి సంస్థలకు వేల కోట్ల రాయితీలు, భూములు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న పాలకులు.. అదే ఉత్సాహాన్ని విశాఖ ఉక్కును కాపాడటంలో చూపడం లేదని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలకు సొంత గనులు కేటాయించకుండా, కృత్రిమ నష్టాలను సృష్టించి, వాటిని నిర్వీర్యం చేయడం వెనుక ఉన్నది ప్రైవేటు శక్తులకు లబ్ధి చేకూర్చడమే అనే విమర్శ బలంగా వినిపిస్తోంది అని ఆయన అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె రాంబాబు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం విశాఖ ఉక్కు కేవలం ఒక ఫ్యాక్టరీ కాదు, అది ఉత్తరాంధ్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వేలాది కుటుంబాలకు జీవనాధారం. దీనిని ప్రైవేటీకరించడం అంటే తెలుగు వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే. ప్రజా ప్రతినిధులు ప్రైవేటు శక్తుల ముందు మోకరిల్లడం ప్రజాస్వామ్యానికి చేటు. నష్టాలు వస్తున్నాయని అమ్మేయడం పరిష్కారం కాదు, ఆ నష్టాలకు కారణమైన లోపాలను సరిదిద్ది, సొంత గనులు కేటాయించి సంస్థను లాభాల బాటలోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత. ముగింపు:అభివృద్ధి పేరుతో ప్రైవేటు సంస్థలకు ఇచ్చే ప్రాధాన్యత, ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వ సంస్థలను కాపాడటంలో కనిపించాలి. విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే చరిత్ర పాలకులను క్షమించదు. సంపద సృష్టికర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందిని అన్నారు. ఈ సమావేశంలో జట్ల సంఘం అధికార ప్రతినిధులు కళ్ల అప్పలనాయుడు, వెంకటరావు, బాలకృష్ణ, సత్యనారాయణ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### వేసవి సెలవులను

## సౌకర్యాలు మెరుగుపరచడానికి ఉపయోగించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ధవలేశ్వరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో బిజెపి రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు పనతాల సురేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ సందర్శించారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థులు సెలవులకు వెళ్లే ముందు ప్రతి హాస్టల్లో తల్లిదండ్రులు, వార్డెన్లు సమావేశాలు నిర్వహించి హాస్టల్ ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ప్రయత్నం చేయాలని వారు కోరడం జరిగింది. విద్యార్థులతో సంభాషించిన వారు భోజన సదుపాయం ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని, కొంత మరమ్మత్తులు అవసరాన్ని గుర్తించామని వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. ఈ విషయాలను బిజెపి నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనతా వారధి ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామకృష్ణంరాజు కో కన్వీనర్ యానాపు ఏసు, స్వామి సూర్యకిరణ్, తగరం సురేష్ , కురగంటి సతీష్ మీనాక్షి, మన్యం శీను, కుబేర్. రావు. సోమేశ్వరరావు.బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో

## భోజనాల పొట్లాలు అందజేత



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలోని కొంత మంది నిరుపేద వృద్ధులకు, బిక్షాటన చేసేవారికి వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సభ్యులు పెండ్యాల రాజు ఆధ్వర్యంలో భోజనాల పోట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఉప్పులూరి పూర్ణసాయి చంద్రావు, సరస్వతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో నిరుపేద వృద్ధులకు భోజనం ప్యాకెట్లను అందజేయడం జరిగిందని మానవసేవే మాధవసేవ అన్నారు.ఈ కార్యక్రమంలో వాతాడ డేవిడ్ రాజ్, సేనాధిపతి రాజు, పెండ్యాల రాజ్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, బుజ్జి బాబు, ఎస్కే షారుక్, ఆకుల శంకర్, బషీర్‌లు పాల్గొన్నారు.

## వేసవి దాహార్తి తీర్చేందుకే మజ్జిగ పంపిణీ



**చైర్మన్ వాగురాజేష్**

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వివేకానంద సేవా సమితి, హాస్పిటల్ చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో 4వ వారం యిమ్మడిశెట్టి చిన ఆంజనేయులు జ్ఞాపకార్థం భార్య సత్యనారాయణమ్మ, కుమారుడు కృష్ణ, వెంకటరత్నం ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ సోమవారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ వాగు రాజేష్ మీడియాతో మాట్లాడుతూ దాతల సహకారంతో గత నాలుగు వారాల నుంచి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ఆసుపత్రికి వచ్చే రోగులుకు వేసవికాలం కావడంతో దాహార్తిని మజ్జిగ తీర్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్, గొల్లపూడి త్రిమూర్తులు, వాగు బద్రిష్, చల్లంచర్ల నాగేశ్వరరావు, బుజ్జి బాబు, టీ జగన్, జుత్తుల శ్రీను, స్కూల్ చైర్మన్ శ్రీను, వాగు బాబులు, రాకేష్, చక్రవర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం అర్బన్ అప్పన్నపాలెంలో

## 8వ పోషణ పక్వాడ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం నగర పంచాయతీ అప్పన్నపాలెంలో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి సూచనలు మేరకు 8వ పోషణ పక్వాడ కార్యక్రమమును సూపర్వైజర్ సూర్యకుమారి ఆధ్వర్యంలో ఏలేశ్వరం సెక్టార్ అప్పనపాలెం సెంటర్ నందు చేపట్టారు.ఈ నెల 9 నుండి 23 తేదీ వరకూ ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కేంద్రాలలో చేపడుతున్న 5వ రోజు కార్యక్రమంలో భాగంగా అప్పన పాలెం గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం బాలింతలకు పోషక పదార్థాలను అందించారు. చిన్నారులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే ప్రక్రియ అంగన్వాడి కేంద్రాల ద్వారానే ప్రారంభమవుతుందని వారన్నారు. చిన్నారులకు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చేసరికి మెదడు 80% అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెడు వ్యసనాలైన ఐస్క్రీం చక్కెర వంటి పదార్థాలకు స్క్రీన్ టీవీ మొబైల్ ఫోన్ వంటి వాటికి దూరంగా ఉంచాలని కోరారు. తమ తమ పిల్లలకు ఇంటి లోపల, బయట ప్రదేశాలలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు సూచించారు. దీని ద్వారా శారీరక నైపుణ్యాలు మెరుగుపడతాయని సామాజిక భావోద్వేగా వికాసం పెరుగుతుందన్నారు. మంచి పోషకాలు అందించాలని దీని ద్వారా రోగనిరోధకశక్తిపెరుగుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, సూపర్వైజర్ సూర్య కుమారి, ఐసిడిఎస్ టీచర్‌లు, హెల్పర్‌లు, పలువురు గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు..

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

**అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట**



**రాజమహేంద్రవరం, నేటివార్త :** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం అమలు చేయాలని అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ ధవలేశ్వరం లోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టును తీసుకురావాలన్నారు, అలాగే జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలని, 55 ఏళ్లు నిండిన న్యాయవాదులు అందరికీ నెలకు రూ. 15 వేలు పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ లు స్పందిస్తూ తక్షణం ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరం పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రాష్ట్ర సహకార్యదర్శి బీర అరుణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు, సొసైటీ రాష్ట్ర నాయకులు పడమట గణేశ్వరరావు, రావూరి సంగమేశ్వర రావు, అల్లంకి శివప్రసాద్, కర్రా హనుమంతరావు, కగావ, తలాటం పాండురంగారావు, కర్రి వెంకట ప్రసాద్, చంద్రమళ్ళ రాజు, కొల్లపు వేణు, పి ఎల్ నాగేశ్వరరావు, తిరునాతి వీరబాబు, పడమట సురేఖ, క్రొవిడి సుబ్రమణ్యం, కాశీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు - 8వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడేది లేదని, కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తోం దని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. టీటీడీ కళ్యాణ మండపాన్ని ఆనుకుని ఉన్న చర్చ్ రోడ్డులో నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, గౌతమి జీవ కారుణ్య సంఘం అధ్యక్షులు వర్రే శ్రీనివాసరావు తదితర నాయకులు, నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే వాసు, స్థానికులకు ఇబ్బందిగా మారిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు 8వ వార్డులో హోల్డ్ కావాల్సిన పరిస్థితి ఉందని, అందువల్ల ఈ వార్డు డ్రైనేజీ పరంగా అత్యంత కీలక ప్రాంతంగా మారిందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్క టిగా పరిష్కరిస్తోందని అన్నారు. గతంలో గంటల తరబడి నిలిచిపోయే డ్రైనేజీ నీరు ప్రస్తుతం 10 నిమిషాల్లోనే బయటకు వెళ్లే స్థాయికి తీసుకొ చ్చామని, ఇప్పటికే ప్రధాన డ్రైన్లు, కనెక్టింగ్ డ్రైన్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం వల్ల గణనీయమైన మార్పు కనిపిస్తోందన్నారు. ఇంకా సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే కొన్ని కీలక ప్రాంతాల్లో డ్రైనేజీ విస్తరణ అవసరమని, ఇందుకోసం రూ.80 లక్షల అభివృద్ధి పనులను ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే 8వ వార్డులో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కాగా ఆ ప్రాంతం కమర్షియల్ హబ్‌గా మారడంతో హాస్పిటల్స్, వ్యాపార సముదాయాలు పెరిగినా పార్కింగ్ నిబంధనలు అమలు చేయడంలో కొంతమంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సెల్లార్ పార్కింగ్ సదుపాయాలు ఉండి కూడా వాహనాలను రోడ్లపై నిలిపివేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. టౌన్ ప్లానింగ్ అనుమతుల్లో ఉన్న నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. తమ భవనాలకు వచ్చే ప్రజల వాహనాల బాధ్యత ఆయా యజమానులదే" అని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాల ఆధారంగా ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతు న్నామని, సమస్య ఎక్కడ ఉన్నా అక్కడికే వెళ్లి పరిష్కారం చూపే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.

### వీధి కుక్కల నియంత్రణలో అధికారులు

# సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలి

**పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ డిమాండ్ - తక్షణమే చర్యలు చేపట్టాలి : అధ్యక్షుడు డాక్టర్ లంక**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలో వీధి కుక్కల నియంత్రణతో పాటు బిచ్చగాళ్లను బెగ్గర్స్ హోమ్ కు తరలించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధికార యంత్రాం గం తక్షణం చర్యలు చేపట్టాలని పీస్ ఫరర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు డాక్టర్ లంక సత్య నారాయణ డిమాండ్ చేసారు. ఈ మేరకు ఆర్గనైజేషన్ ప్రతినిధులతో కలిసి సోమవారం కార్పొరేషన్ పీజీ ఆర్ఎస్‌లో డిప్యూటీ కమీషనర్‌కు వినతి పత్రం అందచేసారు. అనంతరం కార్పొరేషన్ వద్ద లంక సత్యనారాయణ మాట్లాడుతూ చాలా ఏళ్లుగా వీధి కుక్కల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇంటి నుంచి బయటికి రావాలంటనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎక్కడా చూసినా 15 నుంచి 20 కుక్కలు గుం పులుగా తిరుగుతూ వాహనాలపై వచ్చే వారి వెంట పడి దాడులు చేస్తున్నా యని ఆందోళన వ్యక్తం చేసారు. కుక్క కాటు వల్ల వచ్చే రేబీస్‌తో మృత్యువాత పడుతున్నారన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం బిచ్చగాళ్లను బెగ్గర్స్ హోమ్ లో ఉంచాల్సి వున్నా అధికారులు అటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. విచ్చలవిడిగా ముఖ్య రహదారుల్లో తిరగడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, కొందరు నేరస్తులు బిచ్చగాళ్ల ముసుగులో తప్పించుకుంటున్నారని పేర్కొన్నారు. ఉచిత ఆహారం, వసతి వంటి సౌకర్యాలు లేకపోవడంతో రోడ్లపైనే తిరుగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే పరిశుభ్రతా అవార్డు గెలుచుకున్న కార్పొరేషన్ ఈ సమస్యలపై వెంటనే దృష్టి సారించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరారు. ప్రతిష్ఠాత్మకమైన గోదావరి పుష్కరాల సమయంలో వచ్చే కోట్లాది మంది పర్యాటకులు వీధి కుక్కలు, బిచ్చగాళ్ల వల్ల ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా యుద్ధప్రాతిపదికన స్పందించాలని విజ్ఞప్తి చేసారు.

కార్యక్రమంలో కార్యదర్శి దేవత సుధాకర్, ఉపాధ్యక్షులు గువ్వల వెంకటేశ్వరరావు, చల్లగాలి వెంకట రామరాజు, కోశాధికారి శిరికి నాయుడు, పమిడిపాటి కోటేశ్వరరావు, పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు పాల్గొన్నారు.

# మల్లయ్య పేట ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలి

**ఇసుక దందా అరాచకాలు అరికట్టాలి - అనుమతి లేని ర్యాంపుల నుండి ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలి**
**ఇసుక లారీలు వల్ల ఇబ్బందులు పడుతున్న మల్లయ్య పేట ప్రజలకు వైసీపీ అండగా ఉంటాం**
**ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వైసీపీ నాయకులు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అండదండలతో జరుగుతున్న ఇసుక దందా అరాచకాలు అరికట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పీతా రామకృష్ణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గాని సురేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం రాజమండ్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కు ఇసుక లారీలు వలన మల్లయ్య పేట ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పీతా రామకృష్ణ మాట్లాడుతూ, మల్లయ్య పేట ప్రజలు హెవీ రోడ్డుతో వెళుతున్న ఇసుక లారీలు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మల్లయ్యపేట ప్రాంతంలో ఇసుక రవాణా వాహనాలు తగిన జాగ్రత్తలు (టార్పాలిన్ కవర్లు) లేకుండా ప్రయా ణించడం వల్ల రోడ్లపై ఇసుక పడుతూ ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నా యని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదా రులు ధూళి, దుమ్ము కారణంగా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరిం చారు. అదేవిధంగా, లారీల వేగవంతమైన రాకపోకల వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో ఇసుక అక్రమ రవాణా అనుమతులపై సుప్రీంకోర్టులో విచారణలు జరుగుతున్న నేపథ్యంలో, నిబంధనలు పాటించని వాహనాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతి లేని ర్యాంపుల నుండి ఇసుక రవాణా జరగడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది యజమానులు అధిక లాభాల కోసం ఇష్టారాజ్యంగా ఇసుకను తరలించడం ప్రజల ఆరోగ్యం, భద్రతకు ముప్పు కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక రవాణా చేసే లారీలకు తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు కప్పేలా చూడాలని కోరారు. మల్లయ్యపేట పరిసర ప్రాంతాల్లో ఇసుక లారీల కదలికలపై నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. లోడ్ పరిమితి మించకుండా వాహనాలను నియంత్రించాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రభుత్వ ఆదాయ రక్షణ కోసం ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు మార్తి లక్ష్మీ మాట్లాడుతూ 24 గంటలు మల్లయ్యపేట పేపర్ మిల్లు రోడ్డుపై దుమ్ము దూళి వెదజల్లుతూ ఇసుక లారీలు అక్రమ రవాణా చేస్తున్నాయని అన్నారు. పేపర్ మిల్లు, మల్లయ్య పేట రోడ్డుపై ఇసుక లారీల అక్రమ రవాణా ను ఆపాలని డిమాండ్ చేశారు.ఆంధ్ర పేపర్ మిల్ జంక్షన్, మల్లయ్యపేట పరిసర ప్రాంతాల్లో ఇసుక టిప్పర్లు, లారీలు భారీ సంఖ్యలో తిరగడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని అన్నారు. రోడ్లపై ఇసుక గుట్టలు పేరుకోవడం వల్ల రహదారులు అధ్వాన్నంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, సాధారణ ప్రజలు ఈ సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.అనుమతి లేని ర్యాంపుల నుండి ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఇసుక వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసు విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ధూళి, దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గాని సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరనర కాలంగా ఇసుక లారీల వల్ల ఇబ్బందులు పడుతున్న మల్లయ్య పేట ప్రజలతో కలిసి ఇసుక దందా అరాచకాలు అరికట్టాలని, అనుమతి లేని ఇసుక ర్యాంపుల నుండి ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఇసుక లారీల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న మల్లయ్య పేట ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు. మల్లయ్య పేట పేపర్ మిల్లు రోడ్ లో ఇసుక లారీలు వల్ల దుమ్ము ధూళి వలన ప్రజలు, చిన్నపిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ఈ సమస్యపై అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని అన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆందోళన చేసిన రెండు రోజులు రోడ్లపై నీళ్లు చల్లారని అనంతరం యధావిధిగా దుమ్ము ధూళి నివారించేందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. పేపర్ మిల్లు మల్లయ్య పేట రోడ్డుపై ఇసుక లారీల రవాణా ఆపాలని కోరారు. కాతేరు-రాజమహేంద్రవరం ప్రధాన రహదారిపై ఇసుక లారీల రాకపోకలను నియంత్రించాలని పేర్కొన్నారు. స్థానిక పోలీసు మైనింగ్ శాఖల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతర తనిఖీలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మార్తి నాగేశ్వరావు, వైసీపీ జిల్లా సెక్రెటరీ శ్యామ్, వైసిపి వార్డ్ ఇంచార్జి మునీశ్వరరావు, వైసిపి నాయకులు బసరు పోయిన విజయశంకర్, వంగల మహాలక్ష్మి , మట్టయ్య ,బత్తిన దుర్గ రావు, మొగలపు క్రాంతి కుమార్, సంతోష్ ,పండు, హరీష్ ,సతీష్ ,సురేంద్ర , సిహెచ్ దుర్గ,రాజేష్ , సాయి,కడవల వాసు, వనం రాంబాబు,పీత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### బూరుగుపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

# సద్వినియోగం చేసుకోండి : కంటే



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సొసైటీ అధ్యక్షులు కంటే నాగ కేశవరావు అన్నారు. సోమవారం సొసైటీ చైర్మన్ కంటే నాగకేశవరావు ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రంలో రాజానగరం ఏఎంసీ చైర్మన్ వెంకటరమణమ్మ చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కంటే మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే 24 గంటల్లోనే రైతు ఖాతాలకు నగదు జమవుతుందన్నారు. జనసేన పార్టీ నాయకులు అడపా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వంతో శరవేగంగా ఎంవోయూలు ఒప్పందాలు జరుగుతున్నా యన్నారు. రానున్న రోజుల్లో మన యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా, మన అమరావతి పరిసర ప్రాంతాల్లోనే మెరుగైన ఉపాధి దొరుకుతుందన్నారు. నరేంద్ర మోడీ వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్యశాఖలను సొసైటీలకు అనుసంధానం చేసి, సొసైటీల సంఖ్య లక్ష వరకు పెంచడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. చైర్మన్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ ప్రస్తుత యుద్ధ నేపథ్యంలో రానున్న రోజుల్లో యూరియాకు డిమాండ్ ఏర్పడవచ్చునని, రైతులు ప్రత్యామ్నాయంగా నానో యూరియాతో పాటు ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతమవుతుందని, రైతులు ప్రకృతి వ్యవసాయం మెళకువలను ఆచరించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో సుదర్శన్ రావు, కే ఇందిరమ్మ, సొసైటీ సిబ్బంది, రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు తదితరు పాల్గొన్నారు.

# యనమలను మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్యంపై ఆరా తీసిన బొడ్డు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు కేంద్ర పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఇటీవల కొద్దిగా అనారోగ్యానికి గురై తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు రాజమహేంద్రవరం రుడా చైర్మెన్ బొడ్డు వెంకటరమణ చౌదరి యనమలను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వెంకటరమణ చౌదరి యనమల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి ఆరోగ్యంతో కోలుకొని, పార్టీ సేవకు పునరాంకితం కావాలన్నారు.


# భార్యను కత్తితో గొంతు కోసి హత మార్చిన భర్త



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామం చింతాలమ్మ తల్లి గుడి సమీపంలో కోట నూకయ్య(75) అనే వ్యక్తి మధ్యాహ్నం 2:30 నిమిషాల ప్రాంతంలో తన భార్య యైన కోట సుబ్బలక్ష్మి(70)ని కత్తితో గొంతు కోసి హతమార్చాడు. అనంతరం నూకయ్య ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా స్థానికులు చూసి గాయపడిన ఆ వ్యక్తిని రాజమహేంద్రవరం హాస్పటల్ కు తరలించారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సీఐ ఎస్‌వివిఎస్ మూర్తి, ఎస్ఐ బి.వినయ్ ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మార్చి నెల 28న కోట నూకయ్య కుమారుడైన కోట శ్రీను గుండె సంబంధిత ఆరోగ్యంతో మరణించడం జరిగిందని దాంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తన కోడల్ని మనవరాళ్ళను పోషించలేని పరిస్థితి ఎదురవుతుందేమోనని భార్యాభర్తలు ఇద్దరూ ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించి ఉండవచ్చునని స్థానికులు తెలిపారు. మరణించిన కోట సుబ్బలక్ష్మిని పంచనామా జరిపి వైద్య పరీక్షల నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మూర్తి విలేకరులకు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కోట నూకయ్య రాజమహేంద్రవరం హాస్పటల్ నందు వైద్య సేవలు పొందుతున్నాడని ప్రస్తుతం బాగానే ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, క్యూస్ టీం, ఇంటెలిజెన్స్ పోలీసులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని

# తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సిటీ స్కాన్, ఎక్స్‌రే, ఓపీ తదితర విభాగాలను పరిశీలిస్తూ సేవలపై అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రిలో సదుపాయాలు మెరుగుపరచాలని, పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఏ రూపంలో ఉన్నా సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేదల ప్రాణాధారమని, ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

# జెత్రో టెక్నాలజీస్ భారత మార్కెట్‌లో అడుగు

JETHRO TECHNOLOGIES ACHIEVE EXCELLENCE



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** జెత్రో టెక్నాలజీస్ భారత మార్కెట్‌లో అధికారికంగా ప్రవేశించి, జెత్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా విస్తరణ చేపట్టింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆంథోని డేవిడ్ రాజ్ పోతుల నాయకత్వంలో ఈ విస్తరణ కీలక మైలురాయిగా నిలిచింది. ఈ విస్తరణలో ముఖ్య పాత్ర పోషించిన ఆపరేషన్స్ డైరెక్టర్ హననయ్య జాయ్ గొల్లపల్లి కూడా అభినందనలు అందుకున్నారు. సంస్థ భారత మార్కెట్‌లో తన సేవలను విస్తరించేందుకు సిద్ధంగా ఉండగా,ఈ సందర్భంగా మొత్తం జెత్రో టెక్నాలజీస్ టీమ్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.






# ఏం అందం.. ఈ హీరోయిన్ ఏజ్ తగ్గుతోందా?

## రెడ్ డ్రెస్‌లో అదిరిపోయిన బెబో లుక్

రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ, కరీనా కపూర్ ఫ్యాషన్ ప్రపంచంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. వెస్ట్రన్ వేర్ అయినా, ఇండియన్ ట్రెడిషనల్ దుస్తులైనా ఆమె ఎంతో సులువుగా క్యారీ చేస్తారు. హైదరాబాద్ మాస్టర్‌క్లాస్ ద్వారా ఎత్నిక్ ఫ్యాషన్‌లో కొత్త ట్రెండ్స్‌ను ఎలా సెట్ చేయాలో ఆమె మరోసారి నిరూపించారు. కేవలం నటిగానే కాకుండా ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా ఆమె అనుసరిస్తున్న ఈ స్టైల్స్ నేటి తరం యువతులకు ఒక ఇన్స్పిరేషన్ అని చెప్పవచ్చు. బాలీవుడ్ స్టార్ కపుల్ కరీనా కపూర్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్ దంపతులు అరుదుగా బహిరంగ కార్యక్రమాల్లో కలిసి కనిపిస్తుంటారు. తాజాగా వీరిద్దరూ ఒక ఫుడ్ టెక్ బ్రాండ్ లాంచ్ కార్యక్రమంలో సందడి చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా కలిసి ఉన్న ఈ జంట, ఇప్పటికీ ఒకరికొకరు తోడుగా ఉంటూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. వీరిని అభిమానులు ముద్దుగా 'సైఫీనా' అని పిలుచుకుంటారు. 2007లో 'తషాన్' సినిమా సెట్స్‌లో వీరి ప్రేమాయణం మొదలై, 2012 అక్టోబర్‌లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి ఇద్దరు పిల్లలు. ఈ కార్యక్రమంలో కరీనా కపూర్ తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ఎరుపు రంగు వాలెంటినో జంప్‌సూట్‌లో ఆమె ఎంతో గ్లామరస్‌గా కనిపించారు. హై-నెక్ మరియు టై-అప్ డిజైన్‌తో కూడిన ఈ దుస్తులు ఆమెకు ఒక ఎలిగెంట్ లుక్‌ని ఇచ్చాయి. మోనోక్రోమ్ స్టైల్‌ను అనుసరిస్తూ అదే రంగులో ఉన్న లెదర్ హీల్స్ ధరించారు. హాట్ రెడ్ డ్రెస్‌కు కాంట్రాస్ట్‌గా గ్రీన్ జెమ్‌స్టోన్ పెండెంట్ ఉన్న రోజ్ గోల్డ్ నెక్లెస్‌ను ధరించి ఫ్యాషన్ ప్రియులను ఆశ్చర్యపరిచారు. ఈ వేడుకలో సైఫ్, కరీనా ఒకరితో ఒకరు నవ్వుతూ, ముచ్చటిస్తూ కనిపించడం నెటిజన్ల మనసు గెలుచుకుంది.

### హైదరాబాద్‌లో సందడి

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక జ్యువెలరీ స్టోర్ లాంచ్‌లో కూడా కరీనా తన సంప్రదాయ శైలిని ప్రదర్శించారు. ఇక్కడ ఆమె 'బేగం కోర్' థీమ్‌ను ఎంచుకుని అజ్రఖ్ ప్రింట్, జర్దోజీ వర్క్ ఉన్న కుర్తాను ధరించారు. సాధారణ ప్యాంట్‌లకు భిన్నంగా వింటేజ్ లుక్ ఇచ్చే వాల్యూమినస్ పొంచా-స్టైల్ సల్వార్‌లో ఆమె ఎంతో హుందాగా కనిపించారు. ఈ ట్రెడిషనల్ లుక్ కోసం ఆమె ఎంచుకున్న భారీ బంగారు జుంకాలు మరియు ఆభరణాలు ఆమెలోని నవాబీ రాయల్టీని ప్రతిబింబించాయి. కరీనా తన మేకప్ విషయంలో ఎప్పుడూ వైవిధ్యాన్ని ప్రదర్శిస్తారు. ఫుడ్ టెక్ ఈవెంట్ కోసం ఆమె సట్లీ స్మోకీ ఐ లుక్ మరియు న్యూట్రల్ బ్రౌన్ లిప్‌స్టిక్‌ను ఎంచుకున్నారు. టిఫనీ అండ్ కో బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఆమె, తన రోజ్ గోల్డ్ బ్రాస్లెట్‌తో పాటు తన వివాహ నిశ్చితార్థపు డైమండ్ రింగ్‌ను కూడా ప్రదర్శించారు. ఆమె భుజాల వరకు ఉన్న జుట్టును తేలికపాటి కర్ల్స్‌తో స్టైల్ చేయడం ఆమె గ్లామర్‌ను మరింత పెంచింది.

## 10 కోట్ల బడ్జెట్.. 10 రోజుల్లోనే

# 160 కోట్లకు పైగా కలెక్షన్లు..

### తెలుగులోనూ మలయాళం లేటెస్ట్ బ్లాక్ బస్టర్



థియేటర్లలో అయినా, ఓటీటీలో అయినా ఇప్పుడు మలయాళం సినిమాలకు ఓ స్పెషల్ క్రేజ్ ఉంది. భాషతో సంబంధం లేకుండా అందరూ ఈ మలయాళం సినిమాలను తెగ చూసేస్తున్నారు. అలా ఈ మధ్యన మలయాళంలో రిలీజైన ఓ చిన్న సినిమా అక్కడి బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. మలయాళం సినిమాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కినా అక్కడి సినిమాలు భారీ వసూళ్లు రాబడుతున్నాయి. ముఖ్యంగా కాన్సెప్ట్ బేస్డ్‌గా తెరకెక్కుతున్న మలయాళ చిత్రాలు సులభంగా వందకోట్ల క్లబ్‌లో చేరిపోతున్నాయి. పైగా ఈ సినిమల్లో స్టార్ క్యాస్టింగ్ ఉండదు. వీఎఫ్ఎక్స్ హంగులు, భారీ యాక్షన్ సీక్వెన్సులు ఉండవు. స్పెషల్ సాంగ్స్ గట్రా కూడా ఉండవు. కానీ కంటెంట్ తోనే ఈ సినిమాలుప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తున్నాయి. అలా మలయాళంలో రెండేళ్ల క్రితం సంచలన విజయం సాధించిన చిన్న సినిమాల్లో 'వాళా' ఒకటి. 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బాయ్స్' అనేది ఈ మూవీ క్యాప్షన్. కేవలం రూ.4 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా ఏకంగా రూ.40 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. వాళా అంటే మలయాళంలో అరటి మొక్క అని అర్థం. అలాగే పనీపాటా లేకుండా తిరిగే సోమరులని కూడా అర్థం వస్తుంది. 2024లో వచ్చిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఇప్పుడు 'వాళా 2' వచ్చింది. 'బయోపిక్ ఆఫ్ బిలియన్ బ్రోస్' అనేది ఈ మూవీ ట్యాగ్ లైన్. ఏప్రిల్ 2న రిలీజైన ఈ సినిమా 10 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 163.50 కోట్లు వసూలు చేసింది. తద్వారా 2024లో వచ్చిన పృథ్వీ రాజ్ సుకుమారన్ ది గోట్ లైఫ్ రూ. 158.50 కోట్ల ఆల్ టైమ్ వసూళ్లను అధిగమించింది. సవిన్ తెరకెక్కించిన వాళా 2 సినిమాలో హషీర్, అలన్, వినాయక్, అజిన్, బిజు కుట్టన్, అల్ఫోన్స్ పుత్రేన్, విజయ్ బాబు, అజు వర్గీస్, అమీన్, ఏంజెల్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. స్కూల్ లైఫ్, ఫ్రెండ్ షిప్ కాన్సెప్టుల నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ అక్కడి యూత్‌కు తెగ నచ్చేసింది. కాగా ఈ సినిమా నిర్మాతల్లో సాహు గారపాటి కూడా ఒకరు. ఈ ఏడాది ప్రారంభంలో సంక్రాంతి కానుకగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సాహు గారపాటి నిర్మించినదే. ఇప్పుడు ఆయన నిర్మాణ భాగస్వామిగా ఉన్న 'వాజా 2' కూడా వంద కోట్లు వసూలు చేయడం విశేషం. ఈ నేపథ్యంలో ఈ మలయాళం బ్లాక్ బస్టర్ ను త్వరలోనే తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా డబ్బింగ్ పనులు జరుగుతున్నాయని, అతి త్వరలోనే వాళా 2 సినిమాను తెలుగులోకి రిలీజ్ చేయనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రఫుల్, షకీబ్‌ల ఊచకోత.. రాజస్థాన్‌పై హైదరాబాద్ గ్రాండ్ విక్టరీ..!



19వ ఐపీఎల్ సీజన్‌లోని 21వ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ 217 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక కేవలం 159 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 57 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఐపీఎల్ 19వ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తమ తొలి ఓటమిని చవిచూసింది. రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 57 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఎస్ఆర్‌హెచ్ తరఫున అరంగేట్రం చేసిన ప్రఫుల్ సింగ్, షకీబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. కెప్టెన్ ఇషాన్ కిషన్ 91 పరుగులు చేశాడు. హైదరాబాద్ ముందుగా బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. ఇషాంత్ శర్మ 91 పరుగులు, హెన్రిచ్ క్లాసెన్ 40 పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ తరఫున జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీసుకున్నాడు. పర్యటక జట్టు 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది. డోనోవన్ ఫెరీరా 69 పరుగులు, రవీంద్ర జడేజా 45 పరుగులతో శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఎస్ఆర్‌హెచ్ తరఫున ఇషాన్ మలింగ కూడా రెండు వికెట్లు తీసుకున్నాడు. హైదరాబాద్, ఆర్‌సీబీ, పీబీకెఎస్, ఎల్ఎస్‌జీ చేతిలో ఓడిపోయింది. కేకేఆర్‌ను ఓడించిన తర్వాత ఇప్పుడు ఆర్ఆర్‌ను ఓడించింది. మరోవైపు, రాజస్థాన్, ఆర్‌సీబీ, ఎంఐ, జీటీ, సీఎస్‌కేలను ఓడించినప్పటికీ, ఇప్పుడు ఓటమి పాలైంది. అయినప్పటికీ, ఆ జట్టు ఇప్పటికీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

## అభిషేక్ ఏ 7.. తొలి బంతికే ఔట్.. కట్ చేస్తే..

# చెత్త రికార్డులో కాటేరమ్మ కొడుకు..!

భారత యువ క్రికెటర్ అభిషేక్ శర్మ తన అద్భుతమైన బ్యాటింగ్ శైలితో అందరి దృష్టిని ఆకర్షించినప్పటికీ, ప్రస్తుతం ఒక చేదు రికార్డును మూటగట్టుకున్నాడు. గత ఏడాది కాలంలో వివిధ వేదికలపై జరిగిన మ్యాచ్‌లలో ఏకంగా ఏడు సార్లు సున్నా పరుగులకే వెనుదిరిగి క్రికెట్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేశాడు. ఈ గణంకాలు ఇప్పుడు క్రీడా లోకంలో చర్చనీయాంశమయ్యాయి. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ క్రీజులోకి వచ్చిన వెంటనే భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తూ వికెట్ పారేసుకోవడం ఇప్పుడు జట్టుకు ఆందోళన కలిగించే అంశంగా మారింది. గతేడాది దేశవాళీ పోటీలతో పాటు అంతర్జాతీయ మరియు ఐపీఎల్ వేదికలపై అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ముఖ్యంగా ప్రత్యర్థి బౌలర్లు సంధించే పదునైన బంతులను ఎదుర్కోవడంలో విఫలమై, వరుసగా డకౌట్ అవుతూ ఈ అనవసరపు రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

### గణాంకాలు ఏం చెబుతున్నాయి?

క్రికెట్ చరిత్రలో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కూడా గడ్డు కాలం ఉంటుంది, కానీ ఒకే ఏడాదిలో ఏడుసార్లు సున్నాకే పరిమితం కావడం అనేది బ్యాటర్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విషయం. ఈ ఏడు డకౌట్లలో కొన్ని మొదటి బంతికే కాగా, మరికొన్ని అనవసరమైన షాట్ సెలెక్షన్ వల్ల జరిగినవే. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నప్పుడు మరియు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు కూడా ఈ పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం.

### నిలకడ లేని బ్యాటింగ్ శైలి..

అభిషేక్ శర్మ దూకుడుగా ఆడతారనే పేరున్నప్పటికీ, సాంకేతికంగా కొన్ని లోపాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బంతి గమనాన్ని అంచనా వేయడంలో తొందరపాటు ప్రదర్శించడం వల్ల పదే పదే క్యాచ్‌లు ఇచ్చి వెనుదిరుగుతున్నాడు. క్రీజులో నిలదొక్కుకునే వరకు వేచి చూడకుండా, మొదటి నుంచే విరుచుకుపడాలనే ధోరణి అతడిని ఇబ్బందుల్లోకి నెట్టింది.

### పునరాగమనం సాధ్యమేనా?

ఒక ఆటగాడి కెరీర్‌లో ఎత్తుపల్లాలు సహజం. గతంలో కూడా ఎందరో దిగ్గజ ఆటగాళ్లు ఇలాంటి గడ్డు కాలాన్ని దాటుకుని బలమైన పునరాగమనం చేశారు. అభిషేక్ శర్మ తన బ్యాటింగ్ టెక్నిక్‌పై దృష్టి సారించి, షాట్ సెలెక్షన్‌లో జాగ్రత్త వహిస్తే త్వరలోనే ఫామ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. రాబోయే మ్యాచ్‌లలో భారీ స్కోర్లు సాధించి ఈ అప్రతిష్టను తుడిచిపెట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. తదుపరి సిరీస్‌లు ఈ యువ ఆటగాడి భవిష్యత్తుకు అత్యంత కీలకం కానున్నాయి.




విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com